# గణతంత్ర వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



2లో...




# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 24 జనవరి 2024 | 16 పేజీలు


# విధులు వద్దు.. జీతాలు ముద్దు



**కోనరావుపేట, ప్రభాతవార్త:** దేశానికి పట్టుకొమ్మలు పల్లెలు. పల్లెల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులే పట్టుకొమ్మలు. అలాంటి కీలక ఉద్యోగంలో ఉంటూ, విధులు సక్రమంగా నిర్వర్తించకుండా డుమ్మా కొడుతున్నారు. మరి కొద్ది రోజుల్లో సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి కానున్న నేపథ్యంలో కార్యదర్శులు విధులు మరింతా కీలంగా మారాయి. కానీ వాటిని పక్కన పెట్టిన కొందరు కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ, కేవలం జీతాలు పొందేందుకు మాత్రమే పని చేస్తున్నట్లు తెలుస్తోంది.

- గ్రామ పంచాయతీలకు డుమ్మాలు కొడుతున్న కార్యదర్శులు
- అభివృద్ధికి దూరంగా నిలుస్తున్న గిరిజన గ్రామ పంచాయతీలు
- స్థానికులకు అందుబాటులో ఉండని కార్యదర్శులు
- ఇష్టారాజ్యంగా విధులకు హాజరు
- పట్టించుకోని సర్పంచ్‌లు
- పర్యవేక్షించని ఉన్నతాధికారులు

2 లో..







2లో...

# తెలంగాణకు వచ్చిన పెట్టుబడులను చూసి తట్టుకోలేకపోతున్న బిఆర్ఎస్

- బాష ముఖ్యం కాదు లక్ష్యం ముఖ్యం
- ప్రభుత్వ సంకల్పంతో ముందుకు పోతుంది
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని – ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి దావోస్ వేదికగా రూ.40వేల కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకరావటంతో ముఖ్యమంత్రి బృందం సాధించిన విజయాన్ని చూసి ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ తట్టుకోలేక పోతుందని లక్ష్యాన్ని చేరుకోవటానికి భాష ముఖ్యం కాదని సంకల్పం ముఖ్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దావోస్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన మంత్రి శ్రీధర్‌బాబు మంగళవారం మీడియాతో మాట్లాడారు.

# పకడ్బందీగా సింగరేణి మెడికల్ బోర్డు ప్రక్రియ నిర్వహించాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధ పడుతున్న సింగరేణి కార్మికులను వైద్య పరంగా పరీక్షించి, ఇన్వాలిడేషన్ చేసే మెడికల్ బోర్డు ప్రక్రియను మరింత కట్టుదిట్టంగా, మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం కీలక చర్యలు చేపట్టారు.

- ఎసిబి ఉన్నతాధికారులతో సిఅండ్ఎండి సమీక్ష

2లో...



# 74వ బూటకపు గణతంత్ర్య వేడుకలను బహిష్కరించండి

మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త :** భారత దోపిడి పాలకవర్గాలకు బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు శక్తులకు కొమ్ముకాస్తున్న..

2లో...

# పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



16 లో..

# గణతంత్ర వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజి తురువాయి..

- పాఠశాల విద్యార్థులతో అదే రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి
- అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న సిబ్బంది వివరాలు పంపాలి
- గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 23, ప్రభాతవార్త:** జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడులక నిర్వహణఖు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదనపు కలెక్టర్‌లు ఎన్ ఖీమ్యానాయక్, పూజారి గౌతమిలతో కలిసి సంబందిత అధికారులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్పరెన్స్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గణతంత్ర దినోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు చేయలన్నారు. అన్ని గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహించేలా చూడాల్సిన బాద్యత ఎంపిడిఓ, తహసీల్దార్‌లదేనని చెప్పారు. అన్ని విద్యా సంస్థల్లో గణతంత్ర దినోత్సవం రోజు జాతీయ పతాకం ఎగురవేసేలా ర్యాలీలు నిర్వహించేలా జిల్లా విద్యాదికారి తగు ఆదేశాలు ఇవ్వలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో గనతంత్ర దినోత్సవం రోజు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాలన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల సముదాయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ బి గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంరెడ్డికి సూచించారు. వేడుకలకు సంబందించి ప్రోటోకాల్ పాటిస్తూ సీటింగ్ ఏర్పాటు చేయాలని స్టేజ్ ఏర్పాట్లు, తాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సంబందిత అధికారులు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం జిల్లాలోని విఐపిలందరికి తప్పనిసరిగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆహ్వానం పత్రిక అందే విదంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గణతంత్ర దినోత్సవ సంక్షిప్త సందేశాన్ని సిద్ధం చేయాలని డిపిఆర్ఓ మామిండ్ల దశరథంకు సూచించారు. జిల్లాలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించాలని నిర్ణయించామని ఇందుక అనుగుణంగా ప్రతి కార్యాలయం నుంచి ప్రతిపాదనలు ఈనెల 24లోగా పరిపాలనదికారికి అందించాలని కలెక్టర్ పెర్కోన్నారు.

**26న కొత్త చెరువు బండ్ పార్క్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు...** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్బంగా సిరిసిల్ల పట్టణంలోనిక కొత్త చెరువు బండ్ పార్క్‌లో ఈ నెల 26న సాయంత్రం సాంస్రృతిక కార్యక్రమాలను విద్యార్థినీ, విద్యార్థులతో దేశభక్తి, జాతీయ సమైక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించే నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని విద్యాదికారిని కలెక్టర్ ఆదేశించారు. అక్కడే పోషహకార ప్రాముఖ్యత, చిరుదాన్యాల ప్రదాన్యతను తెలియజేసేలా మిల్లెట్ పెస్టివల్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజంను ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డిఓ ఆనంద్ కుమార్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ గంగయ్య, పంచాయితీ అధికారి రవీందర్, చేనేత, జౌళి శాఖ ఎడి సాగర్, తహసీల్దార్ షరిప్ మోహినోద్దిన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంరెడ్డి, పర్యవేక్షకులు వేణు తదితరులు పాల్గొన్నారు.

# విధులు వద్దు.. జీతాలు ముద్దు

మొదటి పేజి తురువాయి..

మరి గిరిజన తండా గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు మాత్రం దీనికి పూర్తిగా నిదర్శనంగా నిలుస్తున్నారు.అడపడ దపడ విధులకు వస్తూ, గిరిజన తండాల అభివృద్ధిలో పాలు పంచుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. కార్యదర్శుల విధుల పట్ల స్పందించాల్సిన సర్పంచ్‌లు పట్టించుకోకపోవడం, ఉన్నతాధికారులు పర్యవేక్షించకపోవడంతో వారి విధులు ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన తండాల్లో ఇదే తంతు జరుగుతోందనీ స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గతంలో 21 పంచాయతీలు ఉండగా, బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో మరో ఏడు గ్రామ పంచాయతీలను నూతనంగా ఏర్పాటు చేయగా,అందులో నాలుగు గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసింది. కానీ ప్రత్యేక తెలంగాణలో గిరిజన తండాలు ఎంతో అభివృద్ధి సాధిస్తాయనే గంపెడు ఆశతో ఉన్న గిరిజనులు నిరాశే మిగిలింది. పదేండ్ల తండాల ఏర్పాటులో ఎప్పటిలాగా అభివృద్ధికి నోచుకోకుండా ఉండిపోయాయి. వాటి అభివృద్ధికి పాటు పడాల్సిన పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోకపోవడం, కేవలం జీతం కోసం పని చేస్తున్నట్లు బావించడంతోనే, తండాలన్నీ అభివృద్ధికి అమడ దూరంలో నిలిచాయి. గిరిజనులు నిత్యం పనులకు వెళ్లడం, తండాల్లో ఎవరూ ఉండకపోవడం, మండలానికి దూరంగా తండాలు ఉండడంతో అటువైపు ఉన్నతాధికారులు సైతం దృష్టి సారించకపోవడం కార్యదర్శులకు కలిసి వచ్చింది. అవసరం ఉన్న సమయంలో పంచాయతీలకు వెళ్లడం,అదే రోజు పని చేసుకోని, మిగితా రోజులు అటు వైపు కన్నెత్తి చూడడకపోడం విశేషం. అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు ముందుకు పంచాయతీ కార్యదర్శుల కొరత తీవ్రంగా ఉండేంది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామానికి కార్యదర్శులు ఉండేలా నియామాకాలు చేపట్టింది. కానీ గిరిజనులంటే నిర్లక్ష్యమా, లేక విధులు అంటే నిర్లక్ష్యమా విధులు సక్రమంగా నిర్వహించడం లేదు. అందులో భాగంగా మండలంలో ఉన్న గోవిందరావుపేట తండా గ్రామ పంచాయతీ(బావుసాయిపేట)కి, జై సేవాలాల్ రెడ్డి తండా(వట్టిమల్ల)కి మంగళవారం వెళ్లి చూడగా తాళాలు వేసి ఉన్నాయి. అదేవిధంగా కమ్మరిపేట తండా గ్రామ పంచాయతీ(వట్టిమల్ల)కి. ఊరుతండా గ్రామ పంచాయతీ (నిమ్మపల్లి)కి వెళ్లగా అప్పుడే ఇదే రోజు విధులకు వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం కార్యదర్శులు స్థానికంగా ఉంటూ, ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైనా సేవలందించాల్సి ఉంటుంది. కానీ ప్రస్తుత కార్యదర్శులు మాత్రం వేములవాడ,సిరిసిల్ల పట్టణాల నుంచి ఇష్టం వచ్చినప్పుడు వచ్చి వెళ్లుతున్నారు. కొంతమంది కార్యదర్శులు మాత్రం నెలల తరబడి పంచాయతీల ముఖం చూడని దాఖాలు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కార్యదర్శుల విధుల పట్ల పర్యవేక్షణతో పాటు స్థానికంగా ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయా గిరిజన తండాల ప్రజలు కోరుతున్నారు.

**కార్యదర్శులు స్థానికంగా నివాసం ఉండాలి : రాజు, ఎంపీవో కోనరావుపేట**

పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎక్కడ విధులు నిర్వహిస్తారో, అక్కడే నివాసం ఉండాలి. ఇతర గ్రామాల నుంచి వచ్చే వెసులుబాటు లేదు. పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామాలాభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించాలి. ప్రభుత్వానికి,ప్రజలకు వారిధిగా ఉండే కార్యదర్శులు విధులు సక్రమంగా నిర్వహిస్తే గ్రామాలు, గిరిజన తండాలు అభివృద్ధి సాధిస్తాయి. మంగళవారం పంచాయతీలకు విధులకు హాజర్ కానీ కార్యదర్శుల పై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.విధుల పట్ల నిర్లక్ష్యం చేసే కార్యదర్శుల పట్ల శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకుంటాం.

## తెలంగాణకు వచ్చిన పెట్టుబడులను చూసి

# తట్టుకోలేక పోతున్న బిఆర్ఎస్

మొదటి పేజి తురువాయి..

గత పది సంవత్సరాల్లో ఏనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇని ్న వేల కోట్లు పెట్టుబడుల రూపంలో రాష్ట్రానికి తీసుకరాలేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఉహించిన దానికన్నా ఎక్కువగా తాము దావోస్‌తో పాటు సౌదిలో పర్యటించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకవచ్చామన్నారు. తాము దావోస్‌లో వేలకోట్ల పెట్టుబడులకు ఎంఓయు లు చేసుకుంటుంటే హైదరాబాద్‌లో ఉన్న ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాష గురించి మాట్లాడటం వారి నైతికతకు వదిలేస్తున్నామన్నారు. చైనా దేశంలోని నాయకులు ఇంగ్లీష్‌లో ఎక్కువగా మాట్లాడరని అతే అదేశం ప్రపంచంలోనే ఆర్థిక ప్రగతి సాదించిన విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు మరిచిపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రగతి కోసం ప్రతిపక్షాలు మంచి సూచనలు ఇస్తే తప్పకుండా తాము పరిగణంలోకి తీసుకుంటామని ఆయన అన్నారు. ఆదానితో తెలంగాణతో పొత్తుపెట్టుకుంటున్నారని బిఆర్ఎస్ నాయకులు అనటం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రగతికి కోసం ముందుకు వచ్చే వారు ఎవరైన వారిని ప్రభుత్వం స్వాగతిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల ముందు ఉంచామని తాము చెప్పిన ఆరు గ్యారెంటీ లను ప్రజలు నమ్మి మాకు అధికారం ఇచ్చారని వాటిని వందరోజుల్లో అమలు చేస్తామన్నారు. అదేవిధంగా పార్లమెంటు ఎన్నికల్లో మానిఫెస్టోలో ఏం చేర్చాలి అనే అంశం పైన నేడు ప్రవీణ్ చక్రవర్తితో సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. విభజన చట్టంలో చెప్పిన విధంగా అమలు చేయాలని కేంద్రాన్ని తమ ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంపదను కేవలం ఒక్కరిద్దరికి అందించే విధంగా గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని పారదర్శకంగా తాము పరిశ్రమల పెట్టుబడులకు అవకాశం కల్పిస్తామన్నారు.

## పకడ్బందీగా సింగరేణి మెడికల్ బోర్డు ప్రక్రియ నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..

ఇందులో భాగంగా కార్మికులకు మాయ మాటలతో మోసగిస్తున్న వారి ఆట కట్టించేందుకు అవినీతి నిరోధక శాఖ సహకారం తీసుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇటీవలనే ఎసిబి డిజిపి సివి.ఆనంద్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. మెడికల్ బోర్డుపై ఎసిపి కూడా ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఎసిబి డిజిపి ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎసిబి డీఎస్పీ రమేష్ నేతృత్వంలో అధికారుల బృందం సోమవారం సాయంత్రం సిఅండ్‌ఎండి ఎన్.బలరాంను కొత్తగూడెంలో కలిసింది. ఈ సందర్భంగా మెడికల్ బోర్డు ప్రక్రియపై ఎసిబి అధికారులు, సింగరేణి అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్.బలరాం మాట్లాడుతూ మెడికల్ బోర్డు విషయంలో పైరవీలు చేయిస్తామని, డబ్బు తీసుకున్న కొందరు ఉద్యోగులను ఇప్పటికే డిస్మిస్ చేసిన విషయాన్ని ఎసిబి అధికారులకు వివరించారు. అలాగే ఇతరులు ఎవరైనా సరే కార్మికుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. సంస్థ విజిలెన్స్ విభాగం కూడా మెడికల్ బోర్డుపై నిఘా పెడుతోందని చెప్పారు. అయితే మరింత పటిష్టమైన నిఘా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఎసిబి సహకారాన్ని కోరుతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎసిబి ఉన్నతాధికారులు మాట్లాడుతూ సంస్థలో అనుమానాస్పదంగా ఉన్న ఉద్యోగుల కదలికలపై ఇకపై ప్రత్యేక నిఘా పెడతామని తెలిపారు. కార్మికులను అన్‌ఫిట్ చేయిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే అలాంటి వారి సమాచారాన్ని ఎసిబి దృష్టికి తీసుకు రావాలని కోరారు. పారదర్శకంగా సింగరేణి మెడికల్ బోర్డు ప్రక్రియ జరగాలనే యాజమాన్యం ఆలోచనను సాకారం చేసేందుకు పూర్తిగా సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు.

## 74వ బూటకపు గణతంత్ర్య వేడుకలను

# బహిష్కరించండి

మొదటి పేజి తురువాయి..

బూటకపు రాజ్యంగ 74వ గణతంత్ర్య వేడుకలను బహిష్కరించండి అంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ మంగళవారం రాత్రి పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గత 74సంవత్సరాలుగా జనవరి 26న భారత పాలకవర్గాలు గణతంత్ర ్య దినోత్సవంగా పాటిస్తున్నాయని, ఆగష్టు 15 స్వాతంత్ర్య దినంగా ఘనతకెక్కింది. ఇవి రెండు భారత ప్రజలను మోసగించే అతిపెద్ద విషాదాలని అభయ్ తన ప్రకటనలో తప్పుపట్టారు. భారత రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రాథమిక హక్కులుగా చెప్పుకునే ఆదర్శసూత్రాలు అన్ని మసిపూసిన మారెడుకాయలని ఆయన పేర్కొన్నారు. చరిత్రను గమనిస్తే.. సులువుగానే బోదపడుతుందని, భారత గణతంత్ర్య వేడుకలను దోపిడి పాలకవర్గాలు ఘనంగా పాటిస్తాయి. 2024 జనవరి 26 గణతం త్ర్య దిన వేడుకలకు ఫ్రాన్స్ సామ్రాజ్యవాద అధ్యక్షున్ని ఆహ్వానించడాన్ని మావోయిస్టు పార్టీ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ, గణతంత్ర్య దినోత్సవ వేడుకలను బహిష్కరించవల్సిందిగా మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పిలుపునిచ్చారు. భారతీయ జనతాపార్టీ 2019లో రెండోవ సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత తన ఎజెండాను మతోన్మాద ఫాసిస్టు ఉన్మాదాన్ని బరితెగించి అమలుచేయడానికి పూనుకుందని, అధికారం చేపట్టిన ఆరునెలలకే కాశ్మీర్, రాష్ట్రానికి ఉన్నటువంటి ప్రత్యేక ప్రతిపత్తికి సంబంధించిన 370 ఆర్టికల్‌ను రద్దు చేయడం కాశ్మీరీలకు అక్కడ భూమి అమ్మకాల నిషేదం విధించిన 35 ఆక్ట్ కూడా రద్దు చేసిందని మావోయిస్టు నేత తన ప్రకటనలో పేర్కొన్నారు. ఇలా రద్దు చేయడాన్ని ఒకే దేశం, ఒకే చట్టం అనే పేరు మీద సమర్థించుకుంటున్నదని అభయ్ తన లేఖలో దుయ్యబట్టారు. భారత సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) 370 ఆర్టికల్‌పై, బాబ్రి మసీద్‌పై ఇచ్చిన తీర్పుపై సర్వత్ర అసంతృప్తి వ్యక్తమైందన్నారు. గుజరాత్ ప్రభుత్వం యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న జైలు నుండి విడుదల చేసే హక్కు ఆ ప్రభుత్వానికి లేదన్నారు. ఆ హక్కు మహారాష్ట్ర ప్రభుత్వానిదేనని మావోయిస్టు నేత తన లేఖలో పేర్కొన్నారు. ప్రధాని మోడి ఇష్టపడి కట్టుకున్న ఆడంబరపు పార్లమెంట్ భవనంలో లోకసభ సమావేశాలు జరుగుతున్న సమయంలో 2023 డిసెంబర్ 13న ఒక అనుహ్యామైన సంఘటన జరిగింది. ఇద్దరు యువకులు మనోరంజన్, డి సాగర్‌శర్మ అనే వారు పార్లమెంట్ లోపలికి ప్రేక్షకుల గ్యాలరీ నుంచి, లోపలకు భారత్ మాతకి జై అని నినాదించిన ఘటన పార్లమెంట్‌ను కుదిపేసి, దేశంలోనే చర్చనీయాంశమైందని మావోయిస్టునేత అభయ్ తన లేఖలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంఘటనలో 142 మంది పార్లమెంట్ సభ్యులను సభ నుండి సస్పెండ్ చేసి, తన బిల్లులన్నింటిని ఏకపక్షంగా అమోదించుకున్నదని మావోయిస్టు నేత తన లేఖలో పేర్కొన్నారు. దేశ పార్లమెంట్‌లో ప్రజాసమక్షంలో చర్చ జరగాలి.. పరిష్కారం గురించి ఆలోచించాలంటూ మావోయిస్టు పార్టీ తన లేఖలో డిమాండ్ చేసింది. దేశంలో భారతీయ జనతా పార్టీ మావోయిస్టు విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించడానికి గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న "ఆపరేషన్ గ్రీన్ హంట్" దాడులను ప్రభుత్వం మరింత తీవ్రతరం చేసిందని, "ఆపరేషన్ ప్రహార్" పేరుతో మరింత అనిచివేతకు గురిచేస్తుందని, ఆదివాసిలపై డ్రోన్ దాడులను చేస్తున్నారని మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఆరోపించింది. ఈ దాడుల్లో అమాయక ఆదివాసి ప్రజలు తీవ్రంగా గాయపడ్డారని, భయబ్రాంతులకు గురైయ్యారని, మావోయిస్టు పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. జనవరి 16వ తేది చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బీజాపూర్ జిల్లాలోని ధర్మవరం పోలీస్ క్యాంపుపై వీరోచిత దాడిని మా పిఎల్‌జిఎ చేసిందని మావోయిస్టు కేంద్ర కమిటీ తన లేఖలో పేర్కొంది. అనేక గంటల పాటు సాగిన వీరోచిత పోరాటంలో అమూల్యమైన మా ముగ్గురు కామ్రేడ్స్ అమరులైయ్యారని, వీరిలో కామ్రేడ్ కరటం దేవాల్ (కంపెనీ కమాండర్) కర్రిగూడెం సుక్మాజిల్లా, కామ్రేడ్ ముసక విక్రమ్, గ్రామం చంది, బిజాపూర్ జిల్లా, కా మ్రెడ్ మడకం దేవాల్, ఎర్రం గ్రామం, బిజాపూర్ జిల్లా. ముగ్గురు కామ్రేడ్స్ వీరోచితంగా పోరాడి, శత్రువుల చేతుల్లో ప్రాణాలు కొల్పోయారని కేంద్ర కమిటీ తన లేఖలో పేర్కొంది. జనవరి 20వ తేది 2024 చత్తీస్‌ఘడ్‌లోని బిజాపూర్ జిల్లాలో బాసాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలంనెద్ర సమీపంలోని బెలగం గుట్టల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మా ముగ్గురు కామ్రెడ్‌లు ప్రాణాలు కొల్పోయినట్లు మావోయిస్టు కేంద్ర కమిటీ తన లేఖలో వివరించింది. మా కామ్రెడ్‌ల త్యాగాలు వృథాకావని, వారి ఆశయాలను కొనసాగిస్తామని, ఫాసిస్టు బిజెపి ప్రభుత్వాల నిర్బంధఖాండకు (ఆపరేషన్ కగార్) అడ్డుకట్ట వెయ్యాలనే ఉద్దేశంతో ధర్మవరం పోలీస్ స్టేషన్ క్యాంపు, పామేడ్ క్యాంపుల మీద దాడులు చేసినట్లు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ దాడికి పూర్తి బాధ్యత కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, చత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి, రాష్ట్ర హోంమంత్రి విజయశర్మలదే పూర్తి బాధ్యత అని, ఫాసిస్టు బిజెపి నిర్బంద ఖాండకు వ్యతిరేకంగా పోరాడవల్సిందిగా మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ తన లేఖలో పేర్కొన్నారు.

# బుర్రకథ రూపంలో బ్రహ్మంగారి చరిత్ర

గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త

శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్రను బుర్రకథ రూపంలో వివరిస్తున్న కళాకారులు స్థానికులను ఆకట్టుకుంటున్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి జననం నుండి ఆయన సమాధి అయ్యే వరకు అన్ని ఘట్టాలను బుర్రకథ కళాకారులు వీనుల విందుగా తమ గానంతో వివరిస్తున్నారు. తొర్రూరు మండలం కంఠాయ పాలెం గ్రామానికి చెందిన బూర రాము బుర్రకథ కళాబృందం వారు మూడు రోజులుగా పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో వీరబ్రహ్మేంద్రస్వామి కథా గానం చేస్తున్నారు. బ్రహ్మంగారి కాలజ్ఞానాన్ని వినిపిస్తున్నారు. స్థానిక విశ్వబ్రాహ్మణ కుటుంబాల వారి సహకారంతో ఈ బుర్రకథ కళారూపాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కథకుడు బూర రాము మాట్లాడుతూ 42 సంవత్సరాలుగా తమ బృందం వీరబ్రహ్మేంద్రస్వామి జీవితచరిత్రపై పలు ప్రాంతాల్లో బుర్రకథ కళా ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందని, ఇప్పటి వరకు మూడు రాష్ట్రాలు, ఏడు జిల్లాల్లో 1298 ప్రదర్శనలు ఇచ్చినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక, ధార్మిక ప్రచార కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పరంగా సమాజంలో సాంఘిక దురాచారాల పట్ల ప్రజలకు అవగాహన కలిగించేందుకు కూడా బుర్రకథ కళా ప్రదర్శనలు ఇస్తున్నట్లు తెలిపారు. టిటిడి వారి ధార్మిక ప్రచార కార్యక్రమాల్లో తమ బృందం పాల్గొంటుందని తెలిపారు. బ్రహ్మంగారి జీవిత చరిత్ర ఆసాంతం ఐదు రోజుల పాటు బుర్రకథ రూపంలో వివరించడంతో పాటు చివరి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వశాంతి కొరకు 101 జ్యోతులను వెలిగిస్తామని తెలిపారు.



తమ బుర్రకథ ప్రదర్శనకు మంచి ప్రజాదరణ లభిస్తుందని, తనకు సహాయకులుగా (వంతలు) తమ గ్రామానికే చెందిన జలగం యాకన్న, కుమ్మరికుంట సోమన్నలు కొనసాగుతున్నారని రాము తెలిపారు. బుర్రకథ గానంలో భాగంగా మంగళవారం వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణవేడుక గురించి వివరించిన సందర్భంగా స్థానిక విశ్వబ్రాహ్మణ కుటుంబాల వారితో ప్రత్యేక పూజలు చేయించారు.

# పొద్దాడి కల్లులో ఉండే ఎన్నో ఆరోగ్య గుణాలు

-కిడ్నీ మూత్ర పిండల నుండి రక్షించుకోవచ్చు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

పొద్దాడి కల్లులో ఉండే ఆరోగ్య గుణాలు గౌడ కులస్తులు తెలిపినప్పటికీ, నిజమే అంటున్న కల్లు ప్రియులు. వివరాలకు వెళితే గౌడ కులస్తులకు ప్రత్యేకమైన వృత్తి తాటికల్లు గీయడంలో ప్రధాన వృత్తిని ఎన్నుకోగా రాను రాను కల్లును గీయడంలో తగ్గుముఖం పడుతుంది. కల్లులో ఉండే పొద్దాటికల్లు, న్యాపతాడు, పరుపుతాడు, పందుతాడు అనే చెట్లలో ఉండే విధంగా ఉంటుంది. డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి సీజన్‌లో తాటికల్లు పారుతున్న క్రమంలో పొద్దాటికల్లు నుండి అదాయం పుష్కలంగా ఉంటుందని, పొద్దటి కల్లు చలికాలంలో జోరుగా పారుతున్న క్రమంలో కల్లులో ఎలాంటి కల్తీ లేకపోవడం గమనార్హం. గౌడ కులస్తులు ఈ సీజన్‌లో ఎక్కువ ఆదాయాన్ని పొందుతారు. పొద్దాటి కల్లు తాగడం వల్ల చిన్న పిల్లలకు తాగించడములో మంచి శ్రేయస్కరం అని గౌడ కులస్తులు తెలిపారు. పెద్దలకు మూత్రపిండంలో ఉండే రాళ్ల రక్తప్రసరణ కిడ్నీ ఫాస్ట్‌గా జనరేట్ అవ్వడంతో పాటు చురుకుతనం కనిపిస్తుందని, ఉదయం పూట పిల్లలకు గ్లాస్ తాగడం వల్ల శ్రేయస్కరమని ఆయుర్వేద నిపుణులు తెలుపుతున్నారు. పొద్దాడి కల్లు తాగడం వల్ల మనిషి అలసట ఉండదని, శరీర అవయవాళ్లతో పాటు శర్మవాదుల నుండి రక్షిస్తుందని ఈ సందర్భంగా ఆయుర్వేదిక నిపుణులు, గౌడ కులాస్తులు, సీనియర్ సిటిజనన్స్ తెలిపినప్పటికీ కల్లు ప్రియులు ఉదయం పూట 7 గంటల నుండి 9 గంటల వరకు పొద్దాటికల్లును సేవించడంలో ఆనందంగా ఉంటుందని తెలియజేస్తున్నారు. పొద్దడి కల్లు తాగడం వల్లా షుగర్, బీపీ ఇతర వ్యాధుల నుండి రక్షించుకోవచ్చని అన్నారు. పొద్దాటి కల్లును సేవించడంలో మధుమేహం వ్యాధి నుండి దూరంగా ఉంచవచ్చని ఆయుర్వేదిక నిపుణులు, వృద్ధులు తెలియజేస్తున్నప్పటికి నిజమే అని వృద్ధులు తెలియజేస్తూ, పొద్దాడు సీజన్



దాటగానే పరపుదాడు మార్చి, ఏప్రిల్ సీజన్‌లో రావడం వల్ల ప్రజలు ఎక్కువ మొగ్గు సూపర్ అని, అలాగే ఈ సీజన్‌లో తాటి ముంజలు కూడా తాజాగా ఉండడం వల్ల పిల్లలు, పెద్దలు ఇష్టంగా తింటారని, ముంజలు తినడం వలన పిల్లలకు, వృద్ధులకు ఆరోగ్యంగా ఉంటారని, అలాగే జూన్, జూలై, ఆగస్టులో పండు తాళ్ళ చిక్కగా గట్టిగా ఉండడం వల్ల ఈ కల్లులో ఎక్కువగా ఇష్టపడరు అని తెలియజేస్తున్నప్పటికీ మద్యం దుకాణాల్లో మద్యం తాగడం వల్ల ఆరోగ్య క్షీణించడమే కాకుండా మునలి తనం ఏర్పడుతుందని, కానీ ప్రకృతి నుండి వచ్చే కల్లు తాగడం మనిషికి శ్రేయస్కారము అని గౌడ కులస్థులు తెలియజేస్తున్నారు.

# రెడ్యాతండా వాసికి పిహెచ్‌డి

గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త



మండలంలోని కొల్లాపురం శివారు రెడ్యా తండాకు చెందిన దేవసోతు శంకర్ వరంగల్ కాకతీయ యూనివర్సిటీ నుండి పిహెచ్‌డి పట్టా పొందారు. దివ్యాంగుడైన శంకర్ విద్యా వరంగా పిజి పూర్తి చేసాడు. అదేవిధంగా కాకతీయ యూనివర్సిటీలో ఇంగ్లీష్ లిటిరేచర్ కోర్స్ కొనసాగింపులో భాగంగా పిహెచ్‌డి కొరకు ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ మేఘనరావు పర్యవేక్షణలో 'అమితవ్ ఘోష్ సెలెక్ట్ ఫిక్షన్-ఎ స్టడీ ఇన్ హిస్టారికల్ పర్‌స్పెక్టివ్' అనే సిద్ధాంత గ్రంథం సమర్పించాడు. ఇందుకుగాను యూనివర్సిటీ శంకర్‌కు డాక్టరేట్ ప్రకటించింది. పిహెచ్‌డి పట్టా పొందిన శంకర్‌ను ఆయన మిత్రులు, బంధువులు అభినందించారు.

# తునికాకు బోనస్ చెల్లించాలి

గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త

జిల్లాలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన తునికాకు కూలీలకు అటవీశాఖ నుండి రావాల్సిన బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు డిమాండ్ చేసారు. ఈ ప్రాంతంలో 2016 నుండి 2022 వరకు తునికాకు కూలీలకు చెల్లించాల్సిన బోనస్ డబ్బులు పెద్ద మొత్తంలో బకాయి పడి ఉన్నాయన్నారు. మొదటి రెండు సంవత్సరాలు పాక్షిక చెల్లింపులు చేసిన అటవీశాఖ ఆ తర్వాత 2018 నుండి 2022 వరకు పూర్తి స్థాయిలో బోనస్ డబ్బులు పంపిణీ చేయాలేదని ఆరోపించారు. చెల్లింపుల కొరకు తునికాకు కూలీలందరు తమ బ్యాంకు అకౌంట్లు, ఆధార్ వివరాలను అందజేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదన్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు తునికాకు కూలీల బోనస్ డబ్బులు వెంటనే చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని, లేని తీరుకు కూలీలతో కలిసి అటవీ కార్యాలయాలను ముట్టడిస్తామని అన్నారు.

# జై శ్రీరామ్ ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన

-సెయింట్ మేరీస్ స్కూల్‌లో శ్రీరామ వేడుకలు



హస్తన్ పర్తి, ప్రభాతవార్త:

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తిలో సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థులు పాఠశాల ఆవరణలో సోమవారం జైశ్రీరామ్ ఆకారంలో కూర్చొని శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి సంతోషంగా నిర్వహించుకున్నారు. అయోధ్య నగరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉదయం నుండి సాయంత్రం వరకు జై శ్రీరామ్ అంటూ వివిధ కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. పాఠశాల విద్యార్థులు జైశ్రీరామ్ ఆకారంలో కూర్చొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే దేశం పట్ల భక్తి భావాలను పెంపొందించుకొని, ఉన్న ఊరును కన్న తల్లిని, మాతృదేశాన్ని మరువరాదని తెలిపారు. దేవతల పట్ల భక్తిని కలిగి ఉండడం తప్పు కాదని, కానీ ఆ భక్తి మూఢనమ్మకాలకు దారితీసేలను కొని తెచ్చుకొవద్దని హితవు పలికారు. భారతదేశం అన్ని మతాలకు నిలయంగా విరాసిల్లుతున్న సందర్భంలో హిందువుల బలమైన కోరిక అయిన అయోధ్యలో రామ మందిర నిర్మాణం నేటితో పూర్తవడం భారతదేశ ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగించే విషయమని తెలిపారు. ప్రతి పౌరుడు భక్తిని చాటుకుని సందర్భం ఇది అని గుర్తు చేశారు. ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం కల్పనారెడ్డి, నారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, సదానందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాళేశ్వరం(మహదేవపూర్), జనవరి 23, ప్రభాతవార్త

మహదేవపూర్, కాళేశ్వరం, పెద్దంపేట, సూరారం సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని మహదేవపూర్ విద్యుత్ శాఖ ఏఈ మంగళవారం ప్రకటనలో తెలిపారు. 33కేవిలైన్ మరమ్మతుల దృష్ట్యా సాయంత్రం 3:00నుండి 6:00సాయంత్రం వరకు విద్యుత్ అంతరాయం జరుగుతుందని తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి



రేగొండ, జనవరి 23, ప్రభాతవార్త

విద్యార్థులు మహనీయుల గాధలు చదివి వారి నుండి స్ఫూర్తిని పొందాలని రేగొండ మండలం రామన్నగూడెం తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామిడీ సతీష్ రెడ్డి అన్నారు. భారతీయ స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని పాఠశాల ఆవరణలో విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సతీష్ మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ వెంకటేశ్వర్లు, యూత్ జిల్లా నాయకులు రాజేందర్ నాయక్, మూడు వినోద్ కుమార్, రాజేందర్, మూడు అజయ్ కుమార్, లావుడ్యా సిద్ధార్థ, సింధు, సాన్విక సాత్విక, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీపై బీజేపీ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ ర్యాలీ

ఏటూర్‌నాగారం, జనవరి 23, ప్రభాతవార్త:

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయయాత్రను బీజేపీ అడ్డుకొని దాడి చేయడానికి ప్రయత్నించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయయాత్ర ప్రజలతో నేరుగా ముఖా ముఖి చర్చలు జరిపి వారి సమస్యలు తెలుసుకోవడానికే ఈ యాత్రలు ప్రారంభించారని, కానీ అస్సాంలో బీజేపి ప్రభుత్వం రాహుల్ గాంధీ న్యాయ యాత్రను అడ్డుకునేందుకు ప్రయత్నించడం హేయమైన చర్యని దుయ్యబట్టారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌కు ప్రజల నుండి మంచి ఆధరణ వస్తుండటంతో ఓర్వలేకనే బీజేపీ ఇలాంటి ప్రయత్నాలకు ఒడి గడుతుందని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా నాయకులు ఆయూబ్‌ఖాన్, వావిలాల నర్సింహరావు, ఖలీల్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న యల్లయ్య, జిల్లా అ ధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బేటి బచావో.. బేటి పడావో...

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆడపిల్లని బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎగదనిద్దాం, లింగ నిర్ధారణ గురించి అవగాహన కల్పించారు. ఆడపిల్లలు ఎన్నో రంగాల్లో ముందడుగు చేస్తున్నారని, వారికి ఉన్నతమైన స్థానాలు కల్పించబడినవన్నారు. విద్యా, క్రీడా, రాజకీయ రంగాల్లో ఆడపిల్లలు రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడెల భూపతి, సీడీపీఓ తిరుమలదేవి,



సూపర్‌వైజర్లు ప్రేమలత, హేమలత, సైనీ, అంగన్‌వాడీలు హిమగిరి, రాజమణి, పద్మ, ప్రసన్నలక్ష్మీ, లక్ష్మీ, రమాదేవి, అరుణ, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్ : పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బేటి బచావో బేటి పడావో రోజువారి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు కల్పించబడిన హక్కులు అన్నింటిపై అవగాహన కల్పించారు. ఈ వ్యాసచరన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు శ్రీజ మొదటి, శ్రీలత ద్వితీయ బహుమతులు సాధించగా, బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘువులు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రవీందర్, అంగన్‌వాడీలు పద్మ, రమాదేవి, ఉమాదేవి, సుజాత, రజిత, రాజేశ్వరి, సువర్ణ, సుమలత, పుష్పలత, సిందూరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు అభయ్ ఎంపిక

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని రామారావుపల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు జిల్లా సైన్ అధికారి బాజోజి శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 19నుండి 21వరకు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో అభయ్‌రాజ్ ఉపాధ్యాయ ప్రదర్శన విభాగంలో ఖ ర్చులేని, తక్కువ ఖర్చుతో రూపొందించిన సూపర్‌సైన్స్ కిట్ బోధన ఉపకరణాలు ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన అభయ్‌రాజ్‌ను జిల్లా విద్యాధికారి జగన్ మోహన్‌రెడ్డి, మండల విద్యాధికారి గంగాధర్‌ఝు, నోడల్ అధికారి రాఘవులు, ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, కార్యదర్శి ఆనంద్‌రావు, పొన్నం రమేష్, నర్సయ్య, రమేష్‌లు అభినందించారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని జాతీయ రహదారిపై గల నందీ చౌరస్తా వద్ద నేతాజీ క్లబ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ మేరకు నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి గడ్డం మధు మాట్లాడుతూ నేతాజీ స్వాతంత్ర్య పోరాటంలో చేసిన సేవలను కొనియాడారు. ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని, దేశ ప్రజలను గెరిల్లా పోరాటం వైపు ప్రజలను ఆకర్షితులను చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నం అనీల్, రుద్ర శ్రీనివాస్, ఎంబేరి నాగభూషణం, గంధం గంగాధర్, జిందం లక్ష్మీనారాయణ, పుప్పాల ప్రభాకర్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, మనోహర్, సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

**ఏబీవీపీ ఆధ్వర్యంలో...**

ఏబీవీపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నందీ చౌరస్తా వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి మాడవేని సునీల్ మాట్లాడుతూ భారతదేశం యొక్క అత్యంత ప్రియమైన, దిగ్గజ స్వాతంత్ర్యసమరయోధుడు సుభాష్ చంద్రబోస్, తన ఉత్తేజమైన, ప్రేరణాత్మక ప్రసంగాలకు ప్రసిద్ధి చెందారన్నారు. 1944లోతన ఇండియన్ నేషనల్ ఆర్మీ సభ్యులను ఉద్దేశించి బర్మాలో నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛను ఇస్తున్నానని అనే ప్రసంగం దేశ ప్రజలకు ఎంతో ధైర్యాన్ని స్వతంత్ర పోరాటానికి ధైర్యాన్ని ఇచ్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాసం వినయ్, విఘ్నేష్, సూరజ్, లక్కీ, రఘువీర్, శివ, పవన్‌ఝు, సాయి, శ్రీరామ్, దీక్షిత్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసిన మెడికల్ కాలేజి అసిస్టెంట్ డైరెక్టర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజి అసిస్టెంట్ డైరెక్టర్ కె.బాలాజీ, ఆఫీస్ సూపరిండెంట్‌లు అతీక్‌ఉల్లా హుస్సే న్, ఎల్. నీలాదేవి, ఎ. నవీన్‌కుమార్, ఇమాద్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ అధ్యక్షునిగా నరేష్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని రాంనగర్ శ్రీఅభయాంజనే యస్వామి ఆలయ అధ్యక్షునిగా టేకుల నరేష్, ఉపాధ్యక్షునిగా మాడవేని సురేష్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మెన విజయ్, సహాయ కార్యదర్శిగా గోనెల విజయ్, కోశాధికారిగా రాచకొండ శ్రీనివాస్, సహాయ కోశాధికారిగా గాలి శేఖర్‌లు నియమితులు కాగా, మంగళవారం ఆలయ సమీపంలో ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన నరేష్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని, ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవేంకటేశ్వర భజన మండలి సభ్యులు జక్కుల ప్రసాద్, రాచకొండ నరేష్, గట్ల ఆనంద్, కంచ కుమారస్వామి, రాంనగర్ ప్రతినిధులు రవికుమార్, రవిగౌడ్, గంగాధర్, రాజన్న, ప్రముఖులు పుప్పాల ప్రభాకర్, ఎలిశెట్టి భూంరెడ్డి పాల్గొన్నారు.

## కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ లోగో ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో నిర్వహించే కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన లోగోను స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సై కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన ఎంపిక స్థానిక కటుక సంగయ్య పంక్షన్ హాల్ జరుగుతుందని, నెల రోజుల పాటూ ఈ టోర్నమెంట్ నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అబ్దుల్ మొహిజ్, షబీర్, మోసిన్, అస్లాలం, రైఫ్, సోనా, శ్రావణ్, షారుక్, కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ ఎంఏ.బారీ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు విద్యను నిర్లక్ష్యం చేయవద్దు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం కేంద్రంలోని కల్లెడ గ్రామ పంచాయతీలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపివో ఎం.వీరలక్ష్మి మాట్లాడుతూ హక్కులు ఆరోగ్యం సామాజిక ఎదుగుదల వైపు నడిపించి బాలికలను రక్షించుకోవాలని అన్నారు. బాలికలు విద్యలో నిర్లక్ష్యం చేస్తే జీవితంలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఆర్థిక స్వేచ్ఛ ఉపాధికి బాలికలు నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలను కూడా నిరోధించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు అంగన్వాడీ టీచర్లు కిశోర బాలికలు తల్లులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

కోనరావుపేట,ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన కుంచం దేవయ్య ఇటీవల మృతి చెందగా, బాధితుని కుటుంబానికి యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నాగండ్ల భూమేష్ బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. దేవయ్య లేని లోటు తర్చీలేదనీ, వారి ప్రగాఢ సానుభూతిని తెలిపామన్నారు. అనంతరం ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఎండీ అజీమ్ పాషా, బక్కయ్య, దగ్గరవి, ఇద్దగిరి నరేష్, మల్యాల సాగర్, గణేష్, అల్లెపు రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలల్లో జిపిడిపి సభలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మాదాపూర్, చిన్నమెట్‌పల్లి, జోగిన్‌పల్లి ,మోహన్‌రావుపేట, తిమ్మయ్యపేట గ్రామాలల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలల్లో జిపిడిపి సభలలో అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలు, గ్రామ పంచాయతి భవనం, ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ భవనాలలో త్రాగునీరు, మరుగు దోడ్లు, విద్యుత్ వంటి గ్రామాలల్లో ఎలాంటి సమస్యలు ఉన్న సౌకర్యాలను కల్పించుకోవాలని సభలల్లో ఉదేశించారు. జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ నీరజ, సర్పంచులు దారిశెట్టి రాజేష్, నూతిపెల్లి, గంగరాజు, ముత్తయ్య, దుంపల నర్సు రాజనర్సయ్య, సరికెల్లా మల్లారెడ్డి, అంగన్‌వాడి సూపర్‌వైజర్ల్ షమీన సుల్తాన, షైనిమాథ్యు, ఎపీఓ శంకర్, కార్యదర్శులు రామకృష్ణా, హీకీం, గంగజల, శ్రీనివాస్ ,రాజేష్, అంగన్‌వాడి టీచర్లు, అశావర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నమో నవమ్మద్ డేటా సమ్మేళన్ అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ సూచనల మేరకు బీజేవైయం పట్టణ అధ్యక్షుడు సాయిచందు ఆధ్వర్యంలో నమో నవమ్మద్ డేటా సమ్మేళన్‌పై పట్టణంలోని పలు డిగ్రీ, ఇంటర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన, యువతీ యువకులకు మొదటి ఓటర్స్ నరేంద్ర మోదీ మద్దతుగా క్యూర్ కోడ్ స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకొని మద్దతు తెలుపాలని వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుండేటి సాయికుమార్, కొక్కుల మనోజ్, జిల్లా ఉదయ్, అల్లె లవకుమార్, మణిదీప్, రమణ, వంశీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీని కలిసిన జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షిని కోరుట్ల నియోజకవర్గ కాం గ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో సన్మానించారు.



# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

**కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ జరిపించండి**

**బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు సరికాదు**

**కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలతో కాలం గడపవద్దు**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ అనేక హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిందని హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ఇంత వరకు పూర్తి స్థాయిలో మొదలు పెట్టకపోవడం సరికాదని మంత్రులు మాటలు మాత్రమే మాట్లాడుతున్నారని చేతలలో ఎలాంటి పనులు చేయడం లేదని పేర్కొన్నారు.అంతే కాకుండా బిఆర్ఎస్ నాయకులపై కార్యకర్తలపై కాంగ్రెస్‌పార్టీ ప్రజా ప్రతినిధులు తప్పుడు కేసులు పెట్టడం సరికాదని దాడులు చేయడం పార్టీపురాయింపులు ప్రోత్సహించడం ఎంత వరకు సమంజసం అన్నారు.ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసే ఆలోచన ఉండాలి తప్పా ఇతర పార్టీ కార్యకర్తలపై దాడులు చేయడం సరికాదని ఇలాంటి సంఘటనలు మరోసారి జరిగితే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా ఎస్పీని జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశామని పేర్కొన్నారు.అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలకై ప్రజలకు ఎదురుచూస్తున్నారు.10 ఏండ్లలో ఎవర్ని ఇబ్బంది పెట్టకుండా అభివృద్ధి చేసింది కెసిఆర్ అన్నారు.రైతులునారు వేసి నీటి కోసం ఎదురుచూస్తున్నారు రైతుబంధు,రైతు సంక్షేమంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,బట్టి విక్రమార్క,ఉత్తమ్‌కుమార్ లది విభిన్న వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు.ఇచ్చిన వాగ్ధానాలు తప్పించుకునే యత్నంలో కాంగ్రెస్ సర్కారు ఉందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు మార్చి 17 తేదిలో 100 రోజులు నిండుతాయని అన్నారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేలోపే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు చేయాలని అన్నారు.ఎన్నికల కోడ్ పేరుత ఆరు గ్యారంటీల నుండి తప్పించు కోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు. ఆరు గ్యారంటీలపై అభయహస్తంపేరుతో 10 రోజుల పాటు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి రాష్ట్రంలో ప్రజల నుండి కుటుంబ పూర్తి వివరాలతో ధరఖాస్తులు తీసుకొని,ఇప్పుడు మళ్లీ ఇంటింటికి సర్వే నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.ఈ ధరఖాస్తుల ఎందుకు తీసుకున్నట్లు,మళ్లీ సర్వే ఎందుకు నిర్వహించినట్లు అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వ్యాఖ్యలు అర్ధరహితమన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం,ఈ కాళేశ్వరం నిర్మించింది ప్రఖ్యాత ఎల్ అండ్ టి కంపెనీ.మేడిగడ్డ బ్యారేజిలోని 7వ బ్లాక్‌లో 20వ పిల్లర్ కుంగడంతో పక్కనే ఉన్న 19,21,పిల్లర్లపై భారం పడింది.ఈ మూడు పిల్లర్లను డైమండ్ కటింగ్‌తో తొలగించి తిరిగి నిర్మిస్తే సరిపోతుందని ఇఎన్‌సి పేర్కొందన్నారు. పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాల్సింది పోయి మంత్రులు మేడిగడ్డ పర్యటనలు చేస్తూ విచారణ పేరుతో మరమ్మత్తు పనులను ప్రభుత్వం జాప్యం చేస్తుందని అన్నారు.ఈ క్రమంలో బ్యారేజిపై రోజుకో అసత్య ప్రచారం తెరపైకి తెస్తున్నారు.ఇప్పటి వరకు ప్రాజెక్టులపై విజిలెన్స్ కమిటీ ఎందుకు వేయలేదని అన్నారు.బిఆర్ఎస్ ప్రజాప్రతి నిదులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు.ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తకు అండగా ఉంటాం,ఏ ఒక్కరిపై అక్రమ కేసు బనాయించిన ఎదుర్కొని పోరాడుతాం అని కొప్పుల ఈశ్వర్ అన్నారు. జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల, ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్,చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్,జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంత, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోకబాపు రెడ్డి,జెడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసిన రిటైర్మెంట్ ఉద్యోగ సంఘ నాయకులు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి 2024 నూతన సంవత్సర డైరీని అందజేసి ఈనెల 30వ తేదిన ఎల్‌జి గార్డెన్స్‌లో జరిగే ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సమావేశానికి హాజరుకావాలని ఆహ్వానాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయి అధ్యక్షులు రవీంధర్,కార్యదర్శి



సత్తన్న,ట్రెజరర్ రాజేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు సుధాకర్, ఎఎస్ నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల విజయకేతనం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా కృష్ణానగర్‌లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో సోమవారం విడుదలైన క్యాట్ (నాలెడ్జ్ ఆప్టిట్యూడ్ టెస్ట్) సెకండ్ లెవెల్ పరీక్షలో స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు విజయదుందుభిని మోగించారు.64 మంది విద్యార్థులు క్యాట్ లెవెల్ -2 పరీక్ష రాయగా అందులో 36 మంది విద్యార్థులు మోడల్స్ అండ్ సర్టిఫికేట్స్ పొందారు.ఐదుగురు విద్యార్థులకు క్యాష్ అండ్ మోడల్స్ పొందారు.ఇందులో 8వ తరగతికి చెందిన గుండు సాయి శ్రీహితకు మ్యాథ్స్ విభాగంలో 1000 రూపాయలు,కెమిస్ట్రీ విభాగంలో 2000,8వ తరగతికి చెందిన కాశ వేణి,శైలేష్ కెమిస్ట్రీ విభాగంలో 1000,ఎనిమిదవ తరగతికి చెందిన పెద్ది సత్య వ్రత్‌కు మ్యాథ్స్ విభాగంలో



1000 రూపాయలు ఏడోవ తరగతికి చెందిన వి.శ్రీవల్లి మ్యాథ్స్ విభాగంలో 1000,ఏడోవ తరగతికి వెంకటేష్ మ్యాథ్స్ విభాగంలో 1000 మొత్తం విద్యార్థులు 7000 రూపాయల బహుమతిని పొందారు.అలాగే మ్యాథ్స్ విభాగంలో 28 మంది విద్యార్థులు,ఫిజిక్స్ విభాగంలో 11 విద్యార్థులు కెమిస్ట్రీ విభాగంలో 25 మంది విద్యార్థులు మెడల్స్ అండ్ సర్టిఫికేట్స్ పొందారు.ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.సచిన్ మాట్లాడుతూ శ్రీ చైతన్య టెక్నో కరికులం మైక్రో లెవెల్ టీచింగ్, ఉపాధ్యాయులు అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి వల్లనే ఈ ఫలితాలు పొందడం సాధ్యమైందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నో హైస్కూల్ కో ఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు,డీన్ శ్రీనివాస్,సిబ్యాచ్ ఇంచార్జీ వంశీకృష్ణ,ఒలంపియాడ్ ఇంచార్జీ సిఎచ్ నరేష్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు.

# జగిత్యాల వార్త

## రామయ్య దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

**బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీంధర్‌రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



హిందూ వాహిని రాష్ట్ర ప్రశిక్షణా ప్రముఖ్ నీలగిరి వికాస్‌రావు నివాసంలో శ్రీరామ దీక్షపరుల పూజా,భిక్ష ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా ముదిగంటి రవీంధర్‌రెడ్డి ఉమ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకులు భల్లముడి రాంప్రసాద్ శర్మ,శ్రీరామ సేవా సమితి సభ్యులు జిట్టవేణి అరుణ్ కుమార్,గజోజు సంతోష్,మామిడాల రాములు,బిట్టు,చిట్ల గంగాధర్, అనపురం శ్రీధర్, ఆకాష్, రమణచారి, పరంధం, భూమేష్, అశోక్, మహేంధర్,కళ్యాణ్,మనీ,పెద్ద ఎత్తున మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## జ్యోతి హైస్కూల్ విద్యార్థులకు కిక్ బాక్సింగ్‌లో ప్రశంస పత్రాలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*




జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన విద్యార్థులు సహస్ర 6వ తరగతి,ఆర్పా ఫిర్దోస్ 5 వక్స్ తరగతి,విష్ణువర్ధిని 5వ తరగతి ఈనెల 20,21న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన ఖెలో ఇండియా ఉమెన్స్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొన్నారు.ఈ చాంపియన్ షిప్‌లో సహస్ర (6వ తరగతి) రజత పతకం,విష్ణు వర్ధిని ఆర్ప ఫిర్దోస్ 5వ తరగతిలు కాంస్య పతకాలు సాదించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్‌రావు విద్యార్థులను మెడల్,ప్రశంస పత్రంతో అభినందించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్‌రావు, శ్రీధర్‌రావు,మౌనికరావు,అజిత,రజిత,కరాటే మాస్టర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

## సారంగాపూర్‌లో బేటి బచావో బేటి పడావో

*సారంగాపూర్,ప్రభాతవార్త :*

సారంగాపూర్ మండలంలోని నాగునూర్ లచ్చక్కపేట,అర్పపల్లి,రేచపల్లి గ్రామాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో,ప్రభుత్వ పాఠశాలలో,గ్రామ సభలలో ఆడపిల్లల సంరక్షణ గురించి వారి యొక్క మానసిక అభివృద్ధి గురించి అవగాహన కల్పించారు.పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో మొక్కలునాటి వాటికి స్ఫూర్తి దాయకమైన మహిళల పేర్లు పెట్టినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచులు, ప్రాజెక్టు అధికారిణి వాణిశ్రీ సూపర్వైజర్స్ లత,శైలజ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



# సుల్తాన్‌పూర్‌లో పేరెంట్స్ స్పోర్ట్స్ మీట్




**ఎలిగేడు,ప్రభాతవార్త :**
కలెక్టర్ ముజామిల్‌ఖాన్ ఆదేశాల మేరకు సుల్తాన్‌పూర్ ఉన్నత,ప్రాథమిక పాఠశాలలు సంయుక్తంగా విద్యార్థులు తల్లిదండ్రులకు పేరెంట్స్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎలిగేడు మండల ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు,గ్రామసర్పంచ్ అర్స నపల్లి వెంకటేశ్వరరావు,విశిష్ట అతిథులుగా ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చంద్రయ్య,ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ శంకరయ్య,పూర్వ విద్యార్థి రాజేశం హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించడం వల్ల పాఠశాలకు సమాజానికి అవినాభావ సంబంధం ఏర్పడి పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపినారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం తెలిపారు.గ్రామసర్పంచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆటల పోటీలు నిర్వహించడం వల్ల మానసి కోల్లాసం కలుగుతుందని ఇటువంటి కార్యక్రమాలు ప్రతి నెల నిర్వహించడం వలన పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ ఆటల పోటీలలో ఎంపీపీ,సర్పంచ్‌ల స్వయంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు నరేంద్రచారి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.సంతోష్‌రెడ్డి,ఉపాధ్యాయులు కలిసి విద్యార్థుల తల్లిదండ్రులకు రకరకాలైన ఫన్నీ గేమ్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ ఆటల పోటీలు మాకు మానసిక ఉల్లాసాన్ని ఇచ్చినవి అని తెలిపారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,సంధ్య,రాములు,రామ్మోహన్,బాలకృష్ణ,మూర్తి,కుమారస్వామిరమ,తిరుపతి,స్రవంతి, బాలకృష్ణ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

– వివైఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అమరగాని ప్రదీప్‌కుమార్




**జూలపల్లి,ప్రభాతవార్త :**
జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ దేశం కోసం సర్వస్వం ధారపోసి అత్యంత ధైర్యసాహసాలు కనబరిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని అన్నారు. నేతాజీ జీవిత చరిత్రపై అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. నేతాజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు యువత దేశం కోసం సమాజ హితం కోసం పరిచయాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఏబీవీపీ చేస్తున్న కృషిని అభినందించారు. ఏబీవీపీ కళాశాల కన్వీనర్ మారం ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు శ్రావణ్,శ్యాం ప్రసాద్,ఉపాధ్యాయులు వీరమల్లు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి నంది పురస్కారానికి ఎంపిక



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
యువచైతన్య వేల్ఫేర్ సొసైటీ విశ్వకర్మ సేవా పౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్స వాల 2024 సందర్భంగా చిత్రకళా రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు గాను తెలుగు వెలుగు నంది జాతీయ పురస్కారానికి నిర్వహణ కమిటీ చైర్మన్ బ్రహ్మశ్రీ డా.వలబోజు మోహన్‌రావు,కో ఆర్డినేటర్ బ్రహ్మశ్రీ పోలోజు రాజ్‌కుమార్ చార్యులు జాతీయ పురస్కారాల ప్రధానోత్స వ తేది 4.02.2024 ఆదివారం రోజున టీఎన్జీవో భవన్ హన్మకొండలో జరిగే ఉత్స వాల ముగింపు కార్యక్రమంలో నంది పురస్కారాన్ని అందుకోన్నట్లు ఎలిగేడు గ్రామానికి చెందిన చెల్లోజు శ్రీనివాస్‌బాబు(రూపం ఆర్టిస్ట్) ఒక ప్రకటలో తెలిపారు.

## వరి,మొక్కజొన్న పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష



**జూలపల్లి,ప్రభాతవార్త :**
జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష వరి,మొక్కజొన్న పంటలు సందర్శించారు. ఆమె మాట్లాడుతూ రి పొలంలో ఎక్కువగా మొగి,రెక్కల పురుగు ఉధృతంగా ఉన్నందున నివారణ చర్యలుగా క్లోరోతరాంప్రోల్ గుళికలు 3జీ వి లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ ఎకరానికి 8కిలోలు చల్లుకోవాలని సూచించారు. అలాగే మొక్కజొన్నపంటలో కత్తెర పురుగు ఉన్నందున లామ్డాసై హలోత్రిన్ లేదా ఇమా మెక్టిన్ బెంజోయేట్ ని కాని స్ప్రే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏఈవోలు కిరణ్మాయి,రాకేష్,శ్రీవాణి,రైతులు లోక తిరుపతిరెడ్డి,ఎల్కపెల్లి కొమురయ్య,వసంతలు పాల్గొన్నారు.

## నేతాజి యువతకు ఆదర్శ ప్రాయుడు

**నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త**
స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్‌చంద్రబోస్ యువతకు ఎంతో ఆదర్శ ప్రాయుడని నేతాజి సూచించిన సన్మార్గంలో యువత నడవాలని స్థానిక ఎస్ఐ శీలం రవి అన్నారు. సుభాష్‌చంద్రబోస్ 127వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని నేతాజి విగ్రహం వద్ద సుభాష్‌యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

## అభినందించిన కోచ్‌లు కంకటి అనుప్,కంకటి కనకయ్య

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
ఈ నెల 9న జరిగిన ఇంటర్ యూనివర్సిటీ చదరంగం పోటీలో జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు జేఎన్టీయూ నుండి ఎం అభిరామ్ 4 స్థానం ఎస్.వరుణ్ తేజ్ 5 స్థానం శాతవాహన యూనివర్సిటీ నుండి రివిక్ వర్ధన్ 1వ స్థానం,2 స్థానం నితిన్ గెలుపొందారు. 25 నుండి 29 జనవరి 2024 నుండి జరిగే తమిళనాడులో భ్యారతిదాసన్ విశ్వవిద్యాలయం తమిళనాడులోని తిరుచిరాపల్లి జరిగే సౌత్ జోన్ చదరంగం పోటీలో ఆడనున్నారు. వీరి ఎంపిక పట్ల జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి కనకయ్య,కోచ్ కంకటి అనూప్‌కుమార్,అకాడమీ బాధ్యులు సృజన్ తరుణ్,వి.అనూష్,కుమార్‌తో పాటు వారి తల్లిదండ్రులు తదిరులు అభినందించారు.



# మెట్‌పల్లి వార్త



## ముత్యంపేటలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం ముత్యంపేటలో నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ ప్రెసిడెంట్ అభిషేక్, మాజీ జడ్‌పిటిసి ఆదిరెడ్డి, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ సంత ప్రకాష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి, నాయకులు హరినాథ్, గంగ, స్వామి, మల్లేశం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

**-- రక్తదాన శిబిరం...**

నేతాజీ చంద్రబోస్ జయంతి సందర్భంగా యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు రక్తదానం చేశారు.

## బాధిత కుటుంబానికి పలువురు పరామర్శ



**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మాజీ ఉప సర్పంచ్ అల్లూరి నరసింహా రెడ్డి మంగళవారం సాయంత్రం మృతి చెందగా సమాచారం తెలుసుకున్న పలువురు నాయకులు ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



చందుర్తి, ప్రభాతవార్త.

ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు, భరత మాత ముద్దు బిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలను చందుర్తి మండలం మల్యాల గ్రామంలో స్వామి వివేక నంద సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివేక నంద సేవా సమితి సభ్యులు లింగంపల్లి మధుసూదన్, పంచరుపుల దివ్య సాగర్, చందనపు శ్రీనివాస్, లోకోజి సతీష్, పోతరాజు మధు, ఎంజాల నరేష్, మూడపల్లి ముకేష్, గంగాధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఆది శ్రీనివాస్‌కు ఆత్మీయ సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ ఎమ్మెల్యేగా గెలుపొంది, ప్రభుత్వ విప్‌గా నియామకమైన ఆది శ్రీనివాస్‌కు బుధవారం చందుర్తి మండలం ఎన్గల్, మూడపల్లి, గోస్కులపల్లి గ్రామంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండల పరిధిలో మంగళవారం రాత్రి ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులను ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించి, సూచనలు చేశారు. వాహన పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు. మద్యం సేవించి, వాహనాలు నడిపి పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని, చట్ట ప్రకారం శిక్ష ఉంటుందని హెచ్చరించారు.

## ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కరీంనగర్ జిల్లాకు చెందిన సాంస్కృతిక సారథి కళాకారులు దుర్గం మురళి గౌడ్ బృందం ఓటర్ నమోదుపై అవగాహన ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.ఆరు గ్యారంటీలను పథకాలపై ప్రత్యేక గీతాలను ఆలపిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సారథి కళాకారులు కైరి తిరుపతి గౌడ్, దుర్గం మురళిగౌడ్, పొద్దుపొడుపు శంకర్, వొళ్లాల వాణి, పంతంగి అర్చన, సంధ్యారాణి, రాధ, శ్రీకాంత్, సౌమ్య, ఉదయ్, శ్రవణ్‌లు పాల్గొన్నారు.

## బ్యాటరీ సైకిల్ అందజేత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామస్థుడైన పూసల కులస్తుడు చెని చిన్న శ్రీనివాస్ పుట్టుకతోనే వికలాంగుడైన చిన్నకు పూసల కుల సంక్షేమ సంఘం కరీంనగర్ తరుపున బ్యాటరీ సైకిల్‌ను అందజేశారు. ముఖ్య అతిథులుగా అధ్యక్షులు ముదురుకోళ్ల రాజయ్య అధ్యక్షులు పొదిల సదానందం, కోశాధికారి ఖమ్మం నారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు. పిలువగానే వచ్చి ఆర్థిక సహాయం చేసినందుకు కొలిమికుంట పూసల సంఘం అధ్యక్షులు ముద్రకోల వెంకటేశం, ఉపాధ్యక్షులు పట్టెం రాజు, ప్రధాన కార్యదర్శి పసిలోటి అజయ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు పూసల సంఘం తరుపున పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్క మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెద్ద బాల శిక్ష పుస్తకాల వితరణ



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

జెఎస్ గౌతం పుట్టిన రోజు సందర్భంగా ఆర్క మిత్ర ఫౌండేషన్ వారు కీర్తిశేషులు అంకారపు శ్రీహరి జ్ఞాపకార్థం వారి కుమారుడు అంకారపు శ్రీనివాస్ సారంపల్లి ప్రాథమిక పాఠశాలలో 3, 4, 5వ తరగతి విద్యార్థులకు ప్రతి తరగతికి 4 చొప్పున 12 పెద్ద బాల శిక్ష పుస్తకాలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులకు పెద్ద బాల శిక్ష పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. పుస్తకాలు అందజేసిన ఆర్క మిత్ర ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, ఎస్ఎంసి చైర్మన్ నసీరుద్దీన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కవిత, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన సదస్సు



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో చందుర్తి, రుద్రంగి మండలాల అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు మంగవారం పిల్లల బరువులు, ఎత్తులు, కొలతలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపో ఎల్లయ్య గౌడ్ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తులకు తగ్గ బరువు ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అతి తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి, అదనపు పోషకాహారం అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు శంకరమ్మ, మమత, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ రాజ్‌కుమార్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

## రాజన్న సేవలో ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విటల్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విటల్ దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండలంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



## స్మశాన వాటిక కోసం లక్ష్మీపూర్ గ్రామస్తుల ధర్నా

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని మంగళవారం లక్ష్మీపూర్ గ్రామస్తులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తరతరాలుగా ఖననం చేసుకుంటున్నా శ్మశాన వాటిక రైల్వే లైన్‌లో పోయి ఎవరైనా చనిపోతే దహనం చేసుకునేందుకు స్థలం లేదని తెలిపారు. శ్మశాన వాటికకు మరో చోట స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్‌కు గతంలో ఎన్నో సార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందన లేదని వాపోయారు. ప్రస్తుతం ఎవరైనా మృతి చెందితే ఖననం చేసేందుకు స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇప్పటికైనా స్పందించి శ్మశాన వాటిక కోసం స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో బీఎస్పీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, బీఎస్పీ నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంగ్లేయుల నుంచి దేశాన్ని విముక్తి చేసేందుకు చివరి శ్వాస వరకు పోరాడిన యోధుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, అరుణ్, శ్రీకాంత్, శశి, అజయ్, శ్రీనివాస్, వినోద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థులకు అవగాహన



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్‌పై మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, నియమాలు ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు దాటిన వారు లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కారు డ్రైవింగ్ చేసేటప్పుడు ఖచ్చితంగా సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. మద్యం పానం సేవించి, వాహనాలు నడపవద్దని తెలియజేశారు. అనంతరం ఉప న్యాస పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్, పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు





- 50 వేల మంది భక్తుల రాక - కొండ పైన కిక్కిరిసిన పరిసరాలు

**మల్యాల, ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా మల్యాల మండల పరిధిలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో పొటెత్తింది. సుమారు 50వేల మంది భక్తుల రాకతో కొండగట్టు ఆలయ పరిసరాలన్ని రద్దీమయమయ్యాయి. మందలాది వాహనాలు కొండపైకి చేరడంతో పార్కింగ్ సమస్య ఎదురయింది. కాగా మేడారం సమ్మక్క సారక్క జాతర నేపథ్యంలో కొండగట్టు అంజన్న దర్శనానికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు కొండపైకి చేరడంతో క్యూలైన్లు నిండిపోగా వాహన పూజల కేంద్రం నుండి ఆలయ క్యూలైన్ ల వరకు భక్తుల రద్దీ కొనసాగింది. దీంతో ఆలయంలో శ్రీ స్వామివారి దర్శనానికి సుమారు రెండు గంటలు సమయం పట్టింది. భక్తులు గంటల తరబడి క్యూలైన్ లో నిలబడి అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకుని వెళ్ళిపోయారు.

# రోడ్డు భద్రత చర్యలు.. ప్రతి ఒక్కరి బాధ్యత.. అందరి ప్రాణాలను కాపాడుతాయి





- ఎసిపి జీవన్‌రెడ్డి

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రతినిత్యం వేలాది మంది ప్రజలు ఆవసరాల నిమిత్తం ఇండ్ల నుండి ఆరుబయటకు వెళ్లవల్సివస్తుంది. అది కాలినడకన కావచ్చు, ఇతరత్ర వాహనాల ద్వారా కావచ్చు, రోడ్లపై ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రత నిబంధనలను పాటించి, ద్విచక్రవాహనాల వారు హెల్మట్ ధరించి, నిబంధనలను పాటిస్తే, మన ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలను కాపాడేవారవుతామని హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి సమీపంలో వరంగల్-కరీంనగర్ జాతీయ రహదారి నిర్మాణ పనులు నిర్వహిస్తున్న దిలీప్ బ్యులిడికన్ లిమిటెడ్ పిడి మాదవి, కంపెనీ సిఐ రమేష్ పాల్గొన్న ఈ సమావేశానికి హుజురాబాద్ ఎసిపి జీవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 35వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు 2024 నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిర్మాణం చేస్తున్న ఎన్‌హెచ్-563 రోడ్డు పనులను కరీంనగర్-వరంగల్ హైవే నిర్మాణ పనులు సాగుతున్నాయి. రోడ్డు నిర్మాణ పనులలో పాల్గొంటున్న వేలాది మంది వర్కర్లు ఈ సమావేశానికి హజరైయ్యారు. వారిని ఉద్దేశించి ఎసిపి జీవన్‌రెడ్డి, పిడి మాదవిలు మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ప్రయాణికుడు రోడ్డు భద్రత నిబంధనలను పాటించి, హీరోగా మారాలని వారు పిలుపునిచ్చారు. రోడ్డున ప్రయాణించే వాహనదారుడు ఎడమవైపులో ప్రయాణిస్తూ, వేగం నిబంధనలు పాటిస్తూ, వాహానానికి, వాహనానికి మధ్య 50ఫీట్ల దూరాన్ని ఉండేలా చర్యలు గైకొంటూ వాహనాలను నడిపాలని అన్నారు. రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు, వాహనాన్ని యూటర్న్ తీసుకునే సమయంలో మోటర్ ఇన్‌స్పెక్టర్ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి వాహనదారుడు పాదాచారులు రోడ్డు భద్రత చర్యలు చేపట్టడం వల్ల అమూల్యమైన అందరి ప్రాణాలను కాపాడిన వారవుతామని అన్నారు. ఈ జాతీయ నిర్మాణ పనులలో పనిచేస్తున్న కార్మికులు నిర్మాణ సంస్థ సూచించిన ప్రకారంగా సేఫ్టీ పరికరాలు ధరించి, పనులలో పాల్గొనాలని ఎసిపి జీవన్‌రెడ్డి వర్కర్లకు విజ్ఞప్తి చేసారు. రోడ్డు సరిగ్గా లేకపోతే ధ్వంసం అయితే తిరిగి పటిష్టంగా నిర్మాణం చేసుకునే అవకాశం ఉంటుందని దేవుడిచ్చిన అమూల్యమైన ప్రాణాలుపోతే ఇక తిరిగిరావన్న విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించాలని ఎసిపి జీవన్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఫైర్ సెఫ్టీ సిబ్బంది సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# 25రోజులుగా రాజకీయ క్యాంపుల్లో.. మున్సిపల్ కౌన్సిలర్లు

- 25న ఆవిశ్వాస పరీక్షకు హాజరయ్యేనా..? హిట్టా.. ఫట్టా... ?
- అటు వైపు 16మంది.. ఇటు వైపు 14మంది
- 20మంది హజరయ్యేనా.. సర్వత్ర ఉత్కంఠ



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓట్లేసి గెలిపించుకున్న నాయకులు ప్రజలకు సేవకులు అన్న విషయం మరిచిపోయి.. యాజమాన్యుల్లా వ్యవహరిస్తున్నారు.. మున్సిపల్ ప్రజా పరిపాలనను గాలికి వదిలేసి.. అధికార దాహంతో కొట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ.. 25రోజులుగా మున్సిపల్ కౌన్సిలర్ల క్యాంపు రాజకీయాలపై మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డుల ప్రజలు నాయకుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.. జమ్మికుంట మున్సిపాలిటీలో అంత బిఆర్ఎస్ పార్టీ సభ్యులుగానే.. డిసెంబర్ 28వ తేది వరకు పాలకవర్గం కొనసాగింది. 29వ తేదిన ఒకేసారి చాపకింద నీరు తెరులు తెంచుకుని, అందులోని కౌన్సిలర్లు ఆవిశ్వాస గళం విప్పారు. 29వ తేదిన 18 మంది కౌన్సిలర్లు ప్రస్తుతం ఉన్న మున్సిపల్ చైర్మన్‌పై, ఆయన తీరుతెన్నులు నచ్చక మనోవేదనకు గురై ఆవిశ్వాసం ప్రకటిస్తున్నామని సంతకం చేసి, జిల్లా డిఆర్‌వో పవన్‌కుమార్‌కు ముకుమ్మడిగా ఆవిశ్వాస తీర్మాణం అందజేయడం అందరికి విధితమే. ఆ మరునాడు మున్సిపల్ చైర్మన్ వర్గం పొనగంటి మల్లయ్య పెట్టిన ఆవిశ్వాస తీర్మాణం చెల్లదని, మేమే అసలు సిసలైన సభ్యులమని, మా పక్షాన 20మంది సభ్యులు ఉన్నట్లు, 20మంది సంతకాలతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం సమర్పించారు. ఆనాటి నుండి ఆవిశ్వాసానికి నెగ్గించుకోవడానికి రెండు వర్గాలుగా విడిపోయిన మున్సిపల్ కౌన్సిలర్లు 25రోజులుగా క్యాంపు రాజకీయాలలో మునిగితేలుతున్నారు. 15రోజుల క్రితం జిల్లా రెవెన్యూ అధికారులు జనవరి 25వ తేదిన ఆవిశ్వాస తీర్మాణాన్ని ఎదుర్కొనేందుకు జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో హజరుకావాలని, 30మంది కౌన్సిలర్ల ఇండ్ల ముందు అధికారులు నోటీసులు అంటించారు. దీనితో ఆవిశ్వాస తీర్మాణం జరిగే రోజు కేవలం మరో 24గంటలే ఉండడంతో జమ్మికుంటతో పాటు కరీంనగర్ జిల్లాలో సర్వత్ర రాజకీయంగా ఉత్కంఠ నెలకొంది. 30మంది వార్డు కౌన్సిలర్లలో తిరుగుబాటు చేసిన 23వ వార్డు కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య తన క్యాంపులో 16మంది కౌన్సిలర్లతో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం...? మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు క్యాంపులో 14మంది కౌన్సిలర్లు ఉన్నట్లు సమాచారం..? ఈ రెండు వర్గాల నాయకులు తమవైపున ఉన్న కౌన్సిలర్లను వెంట పెట్టుకుని, 25వ తేదిన జరిగే ఆవిశ్వాస ఓటింగ్‌కు ఇరువర్గాలు హజరయ్యేనా...? అన్న అనుమానాలు జమ్మికుంట పట్టణ ప్రజల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. తీరా మీటింగ్ సమావేశ మందిరానికి వచ్చి ఓటింగ్‌లో పాల్గొనకుండా సైడ్ అయిపోయేవారు ఉన్నారని, మరికొన్ని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇవన్ని ఎలా ఉన్న మున్సిపల్ ఎన్నికల నిబంధనల చట్టం ప్రకారంగా ఆవిశ్వాస తీర్మాణానికి 30మంది సభ్యులను హజరుపర్చిన రోజున ఆ సమావేశానికి ఎన్నికల నియమావళి ప్రకారంగా 20మంది కౌన్సిలర్లు హజరైతేనే ఆవిశ్వాస సమావేశం నిర్వహించే పద్దతి ఉంటుందని, వన్‌బైథర్డ్ మెజార్టీ లేనిపక్షంలో బలనిరూపన సమావేశం వాయిదా పడుతుందని జిల్లా అధికారి ఒకరు ప్రభాతవార్తకు తెలిపారు. ఈ ఆవిశ్వాస సమావేశంలో ఎవరికి.. ఎవరు ఓటేస్తారో...? తెలియని పరిస్థితి ఆ రెండు వర్గాలలోని నాయకులు అభద్రత భావంతో ఉన్నట్లు తెలుస్తుంది...? ఇంతకి ఈ ఆవిశ్వాసం హిట్టవుతుందో...! ఫట్టవుతుందో...! జమ్మికుంట మున్సిపాలిటీ ప్రజలతో పాటు జిల్లా వ్యాప్తంగా సర్వత్ర రాజకీయవర్గాలు ఎదురుచూస్తున్నారు.

## పర్సనల్ అధికారులతో జీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



**రామగిరి-ప్రభాతవార్త :** పదవి విరమణ పొందిన ఎన్‌సిడబ్ల్యూఏ ఉద్యోగులకు 11 వేజ్ బోర్డులో నిర్ణయించిన విధంగా వారికి రావలిసిన వేతనాలను అందజేయడానికి తగిన చర్యలను చేపట్టాలని అన్ని ఏరియాలో పర్సనల్ విభాగం అధికారులకు జీఎం పర్సనల్ బి.హనుమంతరావు సూచించారు. మంగళవారం వారు అన్ని ఏరియాల పర్సనల్ విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఎన్‌సిడబ్ల్యూఏ ఉద్యోగులకు రావలిసిన వేతనాలను అందజేయడానికి తగిన చర్యలను చేపట్టాలని అందుకు సంబంధించిన అర్హత, నిబంధనలు సరి చూసుకోవాలని ఇట్టి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా తగిన ప్రణాళికను రూపొందించుకొవాలని వారు తెలిపారు.

## జాతర ఏర్పాట్లపై నేడు సమీక్ష సమావేశం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని గోదావరిఖని పుష్కర ఘాట్ సమీపంలో ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరుగనున్న సమ్మక్క సాలరమ్మ జాతర నిర్వహణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేయాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించేందుకు నేడు ఉదయం 11గంటలకు నగర పాలకక సంస్థ కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు నగర కమిషనర్ సిహెచ్. నాగేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు హాజరవుతారని, సమావేశానికి కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలు, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్, జెన్‌కో, ట్రాన్స్‌కో, పోలీసు, వైద్య ఆరోగ్య శాఖ, మత్స్య శాఖ, ఫైర్, రెవెన్యూ విభాగాల ఉన్నతాధికారులు, హెచ్‌కెఆర్ రోడ్ వేస్, దేవాదాయ శాఖ అధికారులు, జాతర నిర్వహకులు, కమిటీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## ధర్మపురి క్షేత్రానికి నేడు రానున్న పలువురు మంత్రులు

**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో వారం రోజుల నుండి నిర్వహిస్తున్న వేద పారాయణం కార్యక్రమంలో భాగంగా చివరి రోజు బుధవారం రాష్ట్ర దేవాదాయ ధర్మాధాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర సమాచార, సాంకేతిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబులు హాజరవుతారని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. ధర్మపురి లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో హైదరాబాద్‌కు చెందిన ప్రేమిక వరద వేద పరిపాలన సభ ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి నిర్వహిస్తున్న వేద పారాయణ, వేద హవన కార్యక్రమం బుధవారం ముగుస్తుంది. చివరి రోజు ఉదయం 9 గంటలకు నిర్వహించే మహా పూర్ణాహుతి కార్యక్రమంలో ఇరువురు మంత్రులు పాల్గొంటారని లక్ష్మణ్‌కుమార్ తెలిపారు.

## నేత్రదాత శ్రీనివాస్ సంస్మరణ సభ

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల గ్రామానికి చెందిన నేత్రదాత గొర్ల శ్రీనివాస్ కు సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో సంస్మరణ సభను నిర్వహించారు. అనంతరం సంస్మరణ సభకు వచ్చిన బంధుమిత్రులకు అవయవ, శరీర, నేత్ర దానాలపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిధిగా ఆకుల మహేందర్, మాజీ సర్పంచ్ పాల్గొని నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య లక్ష్మి కుమారుడు విష్ణు, కూతురు మౌనిక లకు, ప్రోత్సహించిన బండారి కుమార్, బుద్దె మొగిళి, గొర్ల శ్రీనివాస్ లకు ధన్యవాదాములు తెలిపారు. అలాగే కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, రమేష్, పృథ్వీరాజ్, వాసు, సారంగం, వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, క్యాతం వెంకటేశ్వర్లు, సంతోష్ అభినందనలు తెలిపారు.



# గ్రంథాలయంలో దివ్యాంగులకు ప్రత్యేక విభాగం





## - అంధుల కోసం ఆడియో ప్లేయర్లు ఏర్పాటు చేయాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా గ్రంధాలయంలో దివ్యాంగుల కోసం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. మంగళవారం జిల్లా గ్రంధాలయాన్ని ఆమె సందర్శించారు. గ్రంధాలయంలోని రీడింగ్ గదులను పరిశీలించారు. పాఠకులకు కల్పించిన సౌకర్యాలను గురించి గ్రంధాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దివ్యాంగులు అనుకూలమైన వాతావరణంలో గ్రంధాలయానికి వచ్చి చదువుకునేలా వారి కోసం ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రంధాలయంలో దివ్యాంగులకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం ద్వారా వారు చదువుకునేలా ప్రోత్సహించవచ్చని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతికి సూచించారు. ఈ మేరకు గ్రంధాలయంలో దివ్యాంగులకు ప్రత్యేక రీడింగ్ విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని రకాల కేటగిరీలకు చెందిన దివ్యాంగులు చదువుకునేలా అజ్ఞాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విభాగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా అంధులు చదువుకునేందుకు బ్రెయిలీ లిపిలో ఉన్న పుస్తకాలు ఆడియో ప్లేయర్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను సందర్శించారు. జడ్పీ క్వార్టర్స్‌లో గల వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా డే కేర్ సెంటర్‌లో వృద్ధుల కోసం కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. అక్కడ ఉన్న వృద్ధులతో మాట్లాడారు. సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, డే కేర్ సెంటర్ ప్రధాన కార్యదర్శి పి.కేశవరెడ్డి, ట్రెజరర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్స్‌లో అల్ఫోర్స్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ఆఫ్ ఎక్సలెన్స్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని కొత్తపల్లిలో గల అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థులు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో ప్రశంసనీయమైన ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ఆంగ్ల భాషకు ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని, పలు పోటీ పరీక్షల విజయాలలో కీలకంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన ఎస్ఓఎఫ్ వారు నిర్వహింపబడిన అంతర్జాతీయ స్థాయి ఇంగ్లీషన ఒలంపియాడ్‌లో పాఠశాలచు చెందినటువంటి పి.గౌరి 3వ తరగతి, సిహెచ్.ప్రజ్ఞ సాయి, కె.కీర్తన, ఎన్.వైశ్వంత్ చక్రి 4వ తరగతి, లిఖిత్ మానిక్యరావ్, కె.సుచిత్ రెడ్డి 5వ తరగతి, ఈ.లిఖిత్ కుమార్, ఇ.సుహాన్, పి.గోమిక 6వ తరగతిలు తదితర విద్యార్థులు గోల్డ్ మెడల్స్ ఆఫ్ ఎక్సలెన్స్, ప్రశంసా పత్రాలను గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ



భవిష్యత్‌లో మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటాలి.. నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్

**వీణవంక, ప్రభాత వార్త:** రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటాలని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం వీణవంక మండలం దేశాయిపల్లి ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి అధ్యక్షతన మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా హాజరైన ఇంచార్జీ ప్రణవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ఇంటింటికి తీసుకెళ్ళే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికి రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవులు దక్కేందుకు వారికి నా సహాయాన్ని అందిస్తానని అన్నారు. ప్రస్తుతం గతం వలె కాకుండా త్వరలోనే నియోజకవర్గంలో గ్రామ బూత్ కమిటి స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి కమిటి వరకు త్వరలోనే నియమిస్తామని అన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టానం నిలిపిన వ్యక్తిని మనమంతా అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ కాంగ్రెస్ అడ్డగా మారబోతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు సునీల్, సీనియర్ నాయకులు



సాహెబ్ హుస్సేన్, మ్యాక వీరయ్య, నల్ల కొండాల్ రెడ్డి, సంది సురేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ నల్ల కొండాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లూరి కుమార్, గొట్టే రాజయ్య, ప్రసాద్, ఉపేందర్ రెడ్డి, సమ్మిరెడ్డి, రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కోమల్ రెడ్డి, తిరుమలేష్, సుకాసి యాదగిరి, రావణవేన కుమార్, రాసపల్లి సంపత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.


# భరోసా సెంటర్ ఏర్పాటు

## జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వేధింపులు,నిరాదరణకు గురైన బాధిత మహిళలకు,బాలలకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సపోర్టు ఇల్లా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో జిల్లాలో త్వరలో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా భరోసా సెంటర్‌కోసం ఎంపిక చేసిన భవనాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి మౌలిక సదుపాయాలను ఇతర ఏర్పాట్లు గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు,పిల్లలపై జరిగే లైంగిక వేధింపులు ఇతర ఇబ్బందులు ఎదురైన వారికి భరోసా కేంద్రం బాసటగా నిలుస్తుందని అవసరమైన వైద్యం,న్యాయ సౌకర్యాలు, కౌన్సిలింగ్‌తోపాటు తాత్కాలిక రక్షణ కూడా కల్పిస్తుందని అన్నారు. ఈ భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం స్త్రీలను,పిల్లలను హింసకు తగ్గించడం అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీప్రభాకర్‌రావు, డిఎస్పీ వెంకటస్వామి, సిసిఎస్, ఎస్బీ ఇన్స్పెక్టర్‌లు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఎస్సై రహీం పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త



## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



- జయంతి తప్ప వర్ధంతి లేని మహావీరుడు సుభాష్ చంద్రబోస్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కరీంనగర్‌లోని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.జయంతి తప్ప వర్ధంతి లేని మహావీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. సాయుధ పోరాటమే ధ్యేయమని, స్వాతంత్ర భారతవని మన స్వప్నమని బలంగా విశ్వసించి, అందుకు ప్రతి భారతీయుడు సైనికులుగా మారాలని, నాకు రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వాతంత్రాన్ని ఇస్తానంటూ దేశ స్వతంత్రం కోసం పోరాడిన భారతదేశ కీర్తి కిరీటం మరణం లేని అమరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. భారత్‌కు ఆయుధాలతో పోరాటం తెలుసని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతుడు, స్వతంత్ర పోరాటం అహింస మార్గంలోనే కాదు వీర మార్గంలోనూ బ్రిటిష్లర్లపై పోరాడుతామని పిలుపునిచ్చాన మహావీరుడు నేతాజీ అన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో సుభాష్ చంద్రబోస్ కీలకపాత్ర పోషించారని, ఆయన దేశం కోసం చేసిన సేవలు మరువలేనివన్నారు. అందుకే కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం ప్రతి ఏడాది బోస్ జయంతిని పరాక్రమ్ దివస్‌గా జరపాలని నిర్ణయం తీసుకుందని, ప్రతి ఏటా ఆ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలవని శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, నాగసముద్రం ప్రవీణ్, పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పరపల్లి శ్రీనివాస్, గాండ్ల శ్రీనివాస్, వాసు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# 50 ఎండ్ల చరిత్రను వక్రీకరించి కేసీఆర్ పేరు వచ్చే విధంగా పేరు మార్చారు

## - మేయర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గత రాచరికపు పోకడలనే ప్రదర్శిస్తున్నారు

## - నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ప్రారంభించిన 50 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌ను కేసీఆర్ పేరు వచ్చే విధంగా కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హైస్ అని పేరు మార్చారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ మెప్పు పొందడానికి రాచరికపు పాలనను తలపించే విధంగా ప్రజల సొమ్ముతో కట్టిన భవనానికి కేసీఆర్ పేరు పెట్టారని, కాంగ్రెస్ నాయకుల అభ్యర్ధన మేరకు ఉన్నతాధికారులు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌గా మార్చితే మేయర్ సునీల్ రావు ఎట్లా మార్చుతారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అటువంటి రాచరికపు పోకడలకు అవకాశమే లేదని సునీల్ రావు గ్రహించాలని నరేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడికి మంత్రి పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడే అర్హత లేదని, కరీంనగర్ అభివృద్ధి కోసం కృషి చేసిన పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలో ఎక్కడైనా పోటీ చేసి గెలిచే సత్తా ఉన్న నాయకుడని నరేందర్ రెడ్డి అన్నారు. గెస్ట్ హౌస్ నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ జరుగుతోందని త్వరలో మీ అవినీతి భాగోతం బట్ట బయలవుతుందని అన్నారు. టీపీసీసీ కార్యదర్శి అంజన్ కుమార్, అశోక్ రావు, అబ్దుల్ రెహమాన్, శ్రీనివాస్ రెడ్డి, ఎండి.చాంద్, అమేర్, తిరుపతి, చంద్రయ్య గౌడ్, రమేష్, కీర్తి కుమార్, మహమ్మద్ భారీ, బషీర్, ఎజ్రా, ఇమ్రాన్, నదీమ్, హరీష్ పాల్గొన్నారు.



# విద్యార్థులు వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

## - ప్రకృతి వ్యవసాయంతో పోషక విలువలు కలిగిన పంటలు

**- జాతీయ ఉత్తమ రైతు మల్లికార్జున్ రెడ్డి**



చొప్పదండి ప్రభాతవార్త: నేటి నవీన నాగరికత యుగములో ప్రతి విద్యార్థి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని జాతీయ స్థాయి ఉత్తమ రైతు అవార్డు గ్రహిత మల్లికార్జున్ రెడ్డి అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో పేరెంట్స్ కమిటి ఆద్వర్యంలో విద్యార్థులు వ్యవసాయం అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో వారు పాల్గోని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగ రంగంలో స్థిరపడాలని వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి వ్యవసాయ రంగంపై అవగాహన కలిగి ఉంటే మంచి పంటలను పండించవచ్చని అన్నారు. రసాయనిక ఎరువుల బదలు సేంద్రియ ఎరువులను వాడితే పంటల దిగుబడి రావడంతో పాటు పోషక విలువలు కలిగి పంటలు వస్తాయని అన్నారు.ప్రతి రైతు భూసార పరీక్షలను చేసుకున్న తర్వాతనే పంటలను వేయాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేవారు తగ్గుతున్నారని నేటితరం విద్యార్థులు వ్యవసాయంపై మక్కువ చూపితే ఆహార పంటలను పండించి లాభాలను గడించవచ్చని అన్నారు.ఆహార పద్దతులు నేడున్న పరిస్థితులలో మారుతున్నాయని అన్నారు. చిరుధాన్యాలను పండించాలని సూచించారు. చిరుధాన్యాలతో జావ చేసి విద్యార్థులకు అందిస్తే మంచి పోషక విలువలు ఉంటాయని అన్నారు. తాను సాఫ్ట్‌వేర్ రంగంలో 2003 నుండి 2014 వరకు సేవలను అందించానని ఆ తర్వాత ప్రకృతి వ్యవసాయం చేయాలని సంకల్పంతో 2014 నుండి వ్యవసాయం చేశానని అన్నారు. ఈ నేపథ్యంలో తాను చేసిన వ్యవాయ పద్దతులకు కేంద్ర ప్రభుత్వం గుర్తింపునిచ్చి జాతీయ స్థాయి ఉత్తమ రైతుగా ఎంపిక చేసిందని అన్నారు. ఇప్పటి వరకు వ్యవసాయరంగంలో 20 అవార్డులను అందుకున్నానని విద్యార్థులకు సూచించారు. ఇక్కడ గురుకుల కళాశాలల్లో నేర్చుకున్న వ్యవసాయ విషయాలను విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులతో పరిచయం చేసుకుంటే బాగుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ అలివేలు, ఉపాధ్యాయ బృందం పెరెంట్స్ కమిటి చైర్మెన్ సంబోజి శేఖర్, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేష్, కోశాధికారి బి. శంకర్, నాయకులు, అజయ్‌కుమార్, శంకర్,రెడ్డి, సదానందం తదితరులు పాల్గోన్నారు.

# పట్టణాభివృద్ధికి కృషి చేస్తా

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణ అబివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గుర్రం నీరజ అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్ ఆద్వర్యంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో వారు పాల్గోని మాట్లాడారు. వీరిని చైర్‌పర్సన్ కమీషనర్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలు వాతో సత్కరించి స్వాగతం పలికారు. సమావేశంలో కౌన్సిల్ సభ్యులతో మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న జరుగవలిసిన పలు అభివృద్ధి పనులపై సమీక్షించి వివరాలు అడిగితెల్సుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అకౌంటింగ్ విభాగంలో పూర్తిస్థాయి సిబ్బంది లేనందున పుల్‌టైం సిబ్బందిన కేటాయించుటకుగాను అడిషనల్ కలెక్టర్ కరీంనగర్ వారితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. పట్టణంలో మంచినీటి సరఫరాను మెరుగుపరుచుట కొరకు మిషన్ భగీరథ పైపులైనును నగునూరు నుండి పునరుద్దరించుటకు తగు చర్యలు తీసుకునుటకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం పరిస్థితిపై మండల తహసీల్దార్ ను వివరాలు అడిగి తెల్సుకున్నారు. సంబందిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే మిగిలిన పనులను పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ కార్యాలయమేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, ఎంఎఇ రాజేషం, టౌన్ ప్లానింగ్ అధికారి కె. ప్రదీప్‌కుమార్, మున్సిపల్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ పి. రవీందర్, జూనియార్ అసిస్టెంట్ ఎ. అంజయ్య, కె. శ్రీదర్ రెడ్డి, ఆర్, సుధాకర్, ఎన్. రాజయ్య, టి.లలిత, వార్డు అధికారులు అగ్నిమాపక, మున్సిపల్ సిబ్బంది పాల్గోన్నారు.

# గురుకుల పాఠశాలకు నూతన జిరాక్స్ మిషన్ అందజేసిన గురుకుల పేరెంట్స్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



గురుకుల పాఠశాల తల్లిదండ్రుల నాయకుల భాగస్వామ్యంతో ఆర్థిక సహాయం ద్వారా నూతన జిరాక్స్ మిషన్ కళాశాల ప్రిన్సిపాల్ కు అందజేశారు. సిఓఈ అల్గునూర్ - కరీంనగర్ లో చదివిస్తున్నటువంటి విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం గురుకులాలలో చదువుకుంటున్న తమ బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేయడానికి స్కూల్, కాలేజీ విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతో గత రెండు సంవత్సరాల క్రితం సుమారు ఆరు లక్షల రూపాయల వ్యయంతో స్కూల్ బిల్డింగ్ కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా కలర్స్ వేయించడం, బిల్డింగ్ డోర్లు, కిటీకీలు రిపేర్ చేయడం జరిగిందని తెలిపారు. నేడు తల్లిదండ్రుల నాయకుల ప్రోత్సాహంతో సుమారు రూ. 75వేల విలువ చేసే నూతన జిరాక్స్ మిషన్ కొనుగోలు చేసి స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డికి అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్, కళాశాల కమిటి చైర్మన్ గడప రాజు, చాతల్ల సదానందం, అంబాల ప్రభాకర్, కోశాధికారి రాజేందర్, బొమ్మకంటి నాగరాజు, గంగాధర లక్ష్మణ్, గుంపుల సారయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం యువతకు ఆదర్శం.. బిజెపి జిల్లా అధ్యక్షుడు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

స్వాతంత్ర ధీరుడు, పరాక్రమశీలి, ఆజాద్ హింద్ ఫౌజ్ సేనాని, మరణం లేని అమరుడు, ఆయన జీవితం యువతకు ఆదర్శమని, భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ మహావీరుడని మనసారా స్మరించుకోవాలని అన్నారు. నేతాజీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ ఎనలేని కృషి చేశారన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినోత్సవం రోజును శౌర్య దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గంగాడి కృష్ణారెడ్డి, మాడ గౌతం రెడ్డి, జీడి మల్లేష్, పుప్పాల రఘు, బింగి కరుణాకర్, చిన్నవేని నరసింహ రావు, సంపెల్లి సంపత్ రావు, పల్లపు రవి, దొంతుల రాజ్ కుమార్, పుల్లూరి ఈశ్వర్, గొడుగు వినోద్, మోతె స్వామి, ఇటికాల స్వరూప, తూడి రవిచంద్ర రెడ్డి, మోడం రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల సమగ్ర బాలల పరిరక్షణ కమిటి సమావేశం

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో మండల సమగ్ర బాలల పరిరక్షణ కమిటి చైర్మెన్ ఎంపిపి చిలుక రవీందర్ అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల యొక్క హక్కులు రక్షణ, సంరక్షణ, ఆధార్‌లు, బాల్య వివాహాలు నివారించడం బాల కార్మిక వ్యవస్థ, ఇటుక బట్టిలలో పనిచేసే వారిని స్కూల్‌లో జాయిన్ చేయడం, పిల్లలపై లైంగిక వేదింపులు గాని వారిపట్ల ఏమైనా అగాయిత్యాలు గాని కమిటి దృష్టికి వచ్చిన యెడల బాద్యులపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. అనాథ పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు పిల్లలు బడి బయట కాకుండా బడిలో ఉండేలా చొరువ చూపాలని, ఫోక్సో చట్టం 1098 టోల్‌ఫ్రీ నెంబర్ వాటిపై కమిటి సభ్యులు అందరూ చర్చించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నరేందర్, ఎంపిడిఒ స్వరూప, సిడిపిఒ కస్తూరి, లెబర్ ఆఫీసర్ నజీర్, ఎస్సై ఉపేంద్రచారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, కమటి సభ్యులు ప్రభాకర్, ఆచార్యులు నరేష్, సిపిఎస్ మోజెష్, పాల్ వెల్సన్ పాస్టర్స్, ఎండి ఖాజమియ, ఎస్ఎడి గోపాల్‌రావు, ప్రభాకర్, మణిరులు, ఐసిపి సౌమ్య, సాయికిరణ్, చిల్డ్ లైన్ ఎడబ్ల్యూటిఎస్ డి. శ్రీనివాస్, ఎంఇఒ అంబటి వేణుకుమార్ తదితరులు హజరైయ్యారు.

# కాంగ్రెస్ లో చేరిన సర్పంచుల ఫోరం అధ్యక్షుడు..

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రఘుపాల్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట దాదాపు 200 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘుపాల్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల శ్యాంసుందర్ రెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, జీడి దేవేందర్ రెడ్డి, సంది సురేందర్ రెడ్డి, జీడి తిరుపతి, పంజాల సతీష్ తదితరులు ఉన్నారు.

# జిల్లా బిజెపి అధ్యక్షునికి ఘన సన్మానం..

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గంగాడి కృష్ణారెడ్డి ని ఇటీవల తిరిగి రెండవసారి రాష్ట్ర బిజెపి అధిష్టానం కృష్ణారెడ్డిని జిల్లా అధ్యక్షునిగా నియమించడంతో మంగళవారం మండల బిజెపి శాఖ అధ్వర్యంలో అతనిని నేతలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, అసెంబ్లీ కన్వీనర్ గౌతం రెడ్డి, మండల అధ్యక్షుడు రామిరెడ్డి, ఆదిరెడ్డి, యువ మోర్చా కార్యదర్శి రాజు, ఏఎమ్‌సి మాజీ వైస్ చైర్మన్ పెద్ది మల్లారెడ్డి, సర్పంచ్ విజయ శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇంచార్జీలు గోవిందా రెడ్డి, వీరా స్వామి, బూత్ అధ్యక్షులు అశోక్, అనిల్, శ్రీనుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు ఇంకా అధికారంలో ఉన్నట్టు వ్యవహరిస్తున్నారు

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి



ముస్తాబాద్, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు తాము ఇంకా అధికారంలో ఉన్నట్లుగానే వ్యవహరిస్తున్నారని, వారు భ్రమలో నుంచి బయటకు రావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి 50 రోజులు అయినప్పటికీ రెండు హామీలను నెరవేర్చామని అన్నారు. ఇచ్చిన హామీలను త్వరలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలన చూసి విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్‌ను ఆశీర్వదించి పట్టం గట్టారని అన్నారు. 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ కమిషన్లతో జేబులు నింపుకున్నారే తప్పా ఏ పనిలో నాణ్యత లేదని, వందల కోట్లు ఖర్చు పెట్టి మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారని, నాణ్యత లేక కోట్ల రూపాయలు మట్టి పాలైందని అన్నారు. ఇలా చెప్పుకుంటూ వెళ్తే అభివృద్ధి పేరు చెబుతూ అనేక పనులలో కమిషన్‌లతో జేబులు నింపుకున్నారని అన్నారు. ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కరెంటు బిల్లులు ఎవరూ కట్టవద్దని సిరిసిల్ల నియోజక వర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కెటిఆర్ అనడాన్ని తప్పుబట్టారు. ముస్తాబాద్ మండలానికి ఇచ్చిన హామీలను 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కేవలం 50 రోజులు మాత్రమే అవుతుండగా, ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. బిల్లుల కోసం మండలంలోని సర్పంచ్‌లు హైదరాబాద్‌లో కెటిఆర్‌ను కలిసేందుకు వెళ్తే కనీసం దర్శన భాగ్యం కూడా కల్పించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని త్వరలో నెరవేరుస్తుందని అన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, నాయకులు పెద్దగారి శ్రీనివాస్, బొర్ర రాములు గౌడ్, ఓరగంటి తిరుపతి, ఉచ్చిడి బాల్ రెడ్డి, రాజిరెడ్డి, నర్సింలు, మల్లయ్య, శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రంజన్ నరేష్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## రెండు రేషన్ షాపులు సీజ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో రెండు చౌక ధరల దుకాణాలను సీజ్ చేసినట్లు తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. రెండు చౌక ధరల దుకాణాలు ప్రజా పంపిణీ బియ్యంలో సుమారు 44 క్వింటాళ్ల బియ్యం వ్యత్యాసం ఉన్నందున రెండు చౌక ధరల దుకాణాలను సీజ్ చేసినట్లు తహశీల్దార్ తెలిపారు.

## దివ్యాంగులకు సర్టిఫికేట్ల పంపిణీ



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

రిటైల్ సేల్స్ అసోసియేట్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న దివ్యాంగులకు సర్టిఫికేట్లను శ్రీవాణి విద్యా సంస్థల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక్ అందించారు. శ్రీవాణి కళాశాల, గణ సొసైటీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆన్‌లైన్‌లో జరిగిన రిటైల్ సేల్స్ అసోసియేట్ కోర్సులో 30 మంది విద్యార్థులకు రెండు నెలల ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగిందని, కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శశాంక మాట్లాడుతూ అంగ వైకల్యం అనున్నది సాధించడానికి అడ్డుకాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, ట్రైనింగ్ ఇన్‌ఛార్జి సౌజన్య, ట్రైనర్లు శ్వేత, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలుగు డిపార్ట్‌మెంట్ల పటిష్టానికి కృషి చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో నాలుగు డిపార్ట్‌మెంట్ల పటిష్టానికి కృషి చేయాలని డైరెక్టర్ పా ఎన్‌వికె శ్రీనివాస్‌ను ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కలిసి కోరారు. ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి 33వేల కోట్ల టర్నోవర్, 2222 కోట్ల లాభాలతో 65 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తున్న సంస్థలో కొన్ని డిపార్ట్‌మెంట్‌లలో పని తీరు బాగా లేదని డైరెక్టర్‌కు ఆయన తెలిపారు. సింగరేణిలో వాటి పటిష్టానికి కృషి చేయాలని, ముఖ్యంగా పర్సనల్, లా, ఎస్టేట్, మెడికల్ డిపార్ట్‌మెంట్‌ల పని తీరు బాగా లేదని, వాటి పటిష్టానికి కృషి చేయాలని డైరెక్టర్‌ను ఆయన కోరారు.

## 40వ డివిజన్‌లో పారిశుద్ధ్య పనులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 40వ డివిజన్‌లో ప్రజల ఫిర్యాదు మేరకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాలతో పారిశుద్ధ్య పనులను మంగళవారం నిర్వహించారు. రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్, 40వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దూళికట్ట సతీష్ పనులను పరిశీలించారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీలో దళిత బహుజన పార్టీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

వచ్చే సాధారణ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాలకు దళిత బహుజన పార్టీ (డిబిపి) తరుపున అభ్యర్థులు పోటీ చేస్తారని, ఇందులో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నుంచి డిబిపి అభ్యర్థి ఎన్నికల్లో పోటీ చేస్తారని పెద్దపల్లి జిల్లా పార్టీ ఇన్‌ఛార్జి నిచ్చకోల రాంచందర్, మాల మహానాడు రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు నీరటి శంకర్‌లు తెలిపారు. రాజ్యాంగపు హక్కులు అమలు కావాలంటే, చట్ట సభలో అంబేద్కర్ వాదులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. దోపిడీ కులాలకు చెందిన మనువాద దోపిడీ పార్టీల అభ్యర్థులు గెలిస్తే, దళిత బహుజన జాతులకు భవిష్యత్ లేదని, బానిసత్వం తప్పదని అన్నారు. రాజ్యాంగంను రద్దు చేయడానికి నరేంద్ర మోడీ సర్కారు కుట్రలు చేసిందని, బిజెపి మోడీని వారికి మద్దతు ఇచ్చే పార్టీలు గెలిస్తే జీవన హక్కులు కోల్పోతారని అన్నారు. మోడీకి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్, కమ్యూనిస్ట్ పార్టీలు సిద్ధంగా లేరని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన మార్గంలో రాజ్యాధికారం రాజకీయ పోరాటం చేస్తున్న డిబిపి ఎంపీ అభ్యర్థులను ఆదరించాలని వారు కోరారు.

# క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుంది

*- మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ - క్రికెట్ పోటీలను ప్రారంభించిన నేతలు*



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌లు మంగళవారం ప్రారంభించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొనటం వల్ల స్నేహభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. యువకులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. అలాగే నిర్వహకులు దేవేంద్ర మాట్లాడుతూ క్రికెట్ పోటీలో గెలుపొందిన విజేతకు మొదటి బహుమతి 7వేల రూపాయలు, ట్రోఫీ, రన్నర్ అప్‌గా నిలిచిన జట్టుకు 3వేల రూపాయలు, ట్రోఫీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా కొద్ది సేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి నాయకులు వారిని ఉత్తేజపరిచారు. అనంతరం క్రికెట్ పోటీలు ప్రారంభించడానికి వచ్చిన అతిథులను మైదానంలో బండి దేవేందర్ ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వేణుగోపాల్ రావు, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణారెడ్డి, యాదవ సంఘం మండల అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్, ఉప సర్పంచ్ రవి, నాయకులు బాబు, కందుకూరి రామాగౌడ్, బల్లెపు సిద్దన్న, ఆత్మకూరి చంటి యాదవ్, జెల్ల ప్రభాకర్, బల్లెపు ప్రశాంత్, వంగపెల్లి శంకరయ్య, కర్రోల కిషన్, క్రీడాకారులు తదితరులున్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా సెస్ సంస్థ

## - సెస్ డైరెక్టర్ పొన్నాల



చందుర్తి, ప్రభాతవార్త.

విద్యుత్ ప్రమాదంలో నష్టపోయిన వారికి సెస్‌సంస్థ అండగా ఉంటుందని చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చింతకుంట మల్లేశంకు చెందిన ఎద్దు విద్యుత్ షాక్‌తో మృతి చెందగా, సెస్ సంస్థ నుంచి మంజూరైన 40వేల ఆర్థిక సహాయం చెక్కును బాధిత రైతు మల్లేశంకు సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ సెస్ సంస్థ వినియోగదారులకు ఎల్లవేళలా సేవలు అందిస్తుందని అన్నారు. సెస్ ద్వారా నష్టపోయిన కుటుంబాలను కూడా ఆదుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా బాధిత రైతు సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, సర్పంచ్ రాపల్లి గంగాధర్, నాయకులు మరాటి మల్లిక్, సెస్ ప్రతినిధులు బండి శ్రావణ్, దశరథం, నరేష్, నాయకులు బత్తుల కమలాకర్ పాల్గొన్నారు.

# టియస్‌యూటిఎఫ్ మండల నూతన కార్యావర్గం




*కట్టంగూర్, జనవరి 23,ప్రభాతవార్త*

టియస్ యుటిఎఫ్ మండలశాఖ సర్వసభ్య సమావేశంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో టెట్ నుండి మినహాయింపు ఇచ్చేలా ప్రభుత్వం చొరవ చూపాలని, ఒకవేళ టెట్ తప్పనిసరి అయితే ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించి ప్రమోషన్లకు అవకాశం కల్పించాలన్నారు. వచ్చే వేసవి సెలవుల్లో ప్రమోషన్లు, బదిలీలు నిర్వహించాలని, ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని నూతన ప్రభుత్వాన్ని కోరారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశం, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య,సీనియర్ నాయకులు నర్రా సరళ పాల్గొని ప్రసంగించారు. తర్వాత మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బుస్సి రాంమోహన్, ప్రధాన కార్యదర్శిగా దేశపాక కృష్ణ, ఉపాధ్యక్షులుగా ఐ.శ్రీనివాసరవి, కే.నాగలక్ష్మి, కోశాధికారిగా పోశం సైదులులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎండి.బురాహనుద్దీన్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ కె.శ్రీనివాసు లుని మరియు మండల కార్యదర్శులుగా యాదయ్య, నాగేశ్వరరావు, మల్లికార్జున్, శైలజ,సౌజన్యను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా జిహెచ్‌ఎంలు కక్కిరేణి బద్రీనారాయణ, పి.వెంకటరమణలను, సీనియర్లు సరళ, రాజశేఖర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.

## పిఆర్టీయూ టిఎస్ నూతన డైరీని ఆవిష్కరించిన ఎంపిపి

*కట్టంగూర్, జనవరి 23,ప్రభాతవార్త*

ఉపాధ్యాయుల అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరపు క్యాలెండర్,డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యలభిస్తోందన్నారు.ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ డొంకెన స్వప్న,ఎంపిడిఓ పోరెండ్ల సునీత,మండల విద్యాధికారి మేక నాగయ్య, పిఆర్‌టియు అధ్యక్ష,కార్యదర్శులు నిమ్మనగోటి వెంకటరమణ,సట్టు గోపి,



సంఘం నాయకులు అంబటి అంజయ్య,సంగెం వెంకట్‌మోహన్, చిన్నిశ్రీను, రాధాకిషన్,కొత్త అమృతయ్య,గాదె రాంరెడ్డి, రమణారావు, నీలా కనకయ్య, జూలకంటి జ్యోతి, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అంతటి సైదులు, పిల్లి సాయిలు, మేడి శ్రీనివాస్,శ్యామల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛా పక్వాడాపై అవగాహన

*చౌటుప్పల్, జనవరి 23 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాంశాలలో స్వచ్ఛా పకా ్వడ అవేర్‌నేస్ కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ వారిచే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆఫ్ ఐటి, ఐఆర్ఎస్ గోపాల్, జాయింట్ కమిషనర్ మహేందర్, డిఇఓ నారాయణరెడ్డిలు పాల్గొనగా, కార్యక్రమంలో వి.శ్రీధర్, ఎ.కిరణ్‌కుమార్, విజయ, ఎస్ఎంసి చైర్మన్ కె.అశోక్, ఎంపిటిసి ఈశ్వరమ్మ వెంకటేశం, మాజీ



సర్పంచు ఎం.కృష్ణ, నర్సిహా, ప్రధానోపాధ్యాయులు దుర్గయ్య తదితరులున్నారు.

## వివిధ శాఖాధికారుల నియామకం

*నార్కట్‌పల్లి, జనవరి 23 ప్రభాతవార్త*

మహాత్మాగింధి విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డుకు నూతన సెక్రటరిగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఆండ్ ఇన్ఫర్మేటిక్స్ అధ్యాకులు కె.హరీష్ కుమార్‌ను, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా మేనేజ్మెంట్ కళాశాల అధ్యాపకురాలు డా॥లక్ష్మీ మ్రప్రభను, ఐక్యు ఏసి కోఆర్డినేటర్‌గా రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డా॥ప్రశాంతిని నియమిస్తూ రిజిస్ట్రార్ అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు.ఆయా విభాగాలకు నియమించిన అధికారులు ఒక సంవత్సరం పాటు సేవలందించనున్నారు.సహఅధ్యాపకులు శాఖాధికారులుగా నియామకం అవడంపట్ల అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పళ్ళసెట్ల పంపిణీ

**నార్కట్‌పల్లి, జనవరి 23 ప్రభాతవార్త;** ప్రపంచ ప్రోస్థోడాంటిక్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కామినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలకు దంత సంరక్షణ గురించి, పాడైన దంతాలను ఎలా కాపాడుకోవాలి, వాటిని ఎలా పునరుద్ధరించాలనే అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.కిడ్స్ చైర్మన్ కామినేని సూర్యనారాయణ చేతుల మీదుగా ప్రజలకు కృత్రిమ దంతాల సెట్లను ఉచితంగా పంపిణీ చేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥మహేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరి డా॥అనులేఖ, హెచ్ఓడి డా॥సుధీర్, ప్రోస్థో విభాగం మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 23 ప్రభాతవార్త*

బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను మంగళవారం నారాయణపురంలో నిర్వహించారు. ఈ సందర భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ గైనకాలజిస్ట్ డా॥శ్వేతా ప్రియాంక హాజరై బాలికల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శానిటరీ ప్యాడ్స్, రక్తహీనత చిక్కిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ యశోద, ఎక్తా రాణి, జిల్లా మాస్ మీడియా అధికారి మధుసూదన్‌రెడ్డి, భార్గవి, మనీషా, పాఠశాల ప్రత్యేక అధికారి శివ రంజనీ తదితరులున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*మునగాల, జనవరి 23 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెరువు గ్రామానికి చెందిన రామకృష్ణ(25) సోమవారం టాటా ఏస్ వాహనంలో సూర్యాపేట నుండి మేళ్లచెరువుకు వెళ్తుండగా మార్గమధ్యలో ఆకుపాముల శివారులో రిలయన్స్ బంకు సమీపాన తాను ప్రయాణిస్తున్న టాటా ఏస్ వాహనం డ్రైవర్ కెవిన్‌రాజు ముందుగా వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుండి ఢీకొట్టాడు. ప్రమాదంలో రామకృష్ణకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు. కాగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. బంధువుల మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. గాయపడిన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

## ఈనెల 28న కట్టంగూర్‌లో ఉచిత వైద్యశిబిరం

*కట్టంగూర్, జనవరి 23,ప్రభాతవార్త*

మండలకేంద్రమైన కట్టంగూర్‌లోని సాందీపని ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు ఈనెల 28వ తేదీ ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు డాక్టర్ కంచర్ల హరీష్ వెల్లడించారు. మండలకేంద్రానికి చెందిన డాక్టర్ కంచర్ల హరీష్ అందించిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మల్టీ స్పెషాలిటీ క్యాంపును నిర్వహిస్తున్నామని, ఇందులో అన్నిరకాల సాధారణ వ్యాధులకు, మహిళల వ్యాధులకు ఉచిత కన్సల్టేషన్‌తోపాటు ఉచిత మందుల పంపిణీ ఉంటుందన్నారు. ఈ శిబిరంలో బిపి,షుగర్, కీళ్లనొప్పులు, నరాల బలహీనత, గుండెనొప్పి, థైరాయిడ్, శ్వాస సంబంధిత వ్యాధులతోపాటు మహిళలకు సాధారణ స్త్రీ సమస్యలు,కడుపునొప్పి,ఇర్రెగులర్ పీరియడ్స్, సంతానోత్పత్తి సమ స్యలు, ఇతర అంటువ్యాధులకు పరీక్షలను నిర్వహిస్తారన్నారు. ఈఉచిత వైద్యశిబిరంలో జనరల్ ఫిజీషియన్,క్యాన్సర్ స్పెషలిస్టునైన తనతోపాటు స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ మాధవిరుద్రా, డాక్టర్ హబితా తదితరులు పాల్గొంటారని, మండల ప్రజలు ఈ ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా డాక్టర్ కంచర్ల హరీష్ పిలుపునిచ్చారు.

## పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న శాలివాహన సంఘం అధ్యక్షులు

*గుర్రంపోడ్, జనవరి 23, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండలం శాలివాహన సంఘం అధ్యక్షులు వెంకటాపురం విష్ణు చలిదోన లక్ష్మి నరసింహ దేవస్థానం ప్రాంగణంలో జరుగుతున్నటు వంటి వడ్డేపల్లి గ్రామానికి చెందిన మేళ్లవాయి ఆంజనేయులు ఆమని కుమార్తె అన్విక మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం లక్ష్మి నరసింహ దేవస్థానం దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి తిరుమలేష్, వెంకటాపురం శ్రీను, బొడ్డుపల్లి వెంకటేష్ మమత, కామిశెట్టి వెంకటేష్, వెంకటాపురం సతీష్, కామిశెట్టి మల్లేష్, సిలివేరు లింగం సంధ్య, వెంకటాపురం ఆంజనేయులు,కామిశెట్టి జున్ను, సిలివేరు పరమేష్, వెంకటాపురం భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## అట్ట ముక్కలతో అయోధ్య రామాలయ నమూనా



**చిట్యాల రూరల్, జనవరి 23, ప్రభాతవార్త:** అయోధ్యలోని రామ మందిరంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పలువురు భక్తులు తమకు తోచిన విధంగా భక్తిని చాటుకున్నారు. చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన నల్ల బాలాజీ రాముడిపై ఉన్న భక్తిని ఇలా చాటుకున్నారు. అట్ట ముక్కలతో అయోధ్య రామాలయం నమూనాను సిద్ధం చేశాడు. అయోధ్య నమూనాను తయారు చేసిన బాలాజీని గ్రామస్తులు, యువకులు పలువురు శాలువాతో సత్కరించి అభినందించారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో

**చిట్యాల రూరల్, జనవరి 23, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమానికి సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఆడపిల్లలపై వివక్ష చూపకూడదన్నారు. మహిళలు అన్ని రంగాల్లో గణనీయ ప్రగతి సాధిస్తున్నారని తెలిపారు. వారి హక్కుల రక్షణ సమిష్టి బాధ్యతగా గుర్తించాలన్నారు. అంతకుముందు లింగ వివక్ష, బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా, పోషణ, చదువు ప్రాముఖ్యత, మహిళా సాధికారిత వంటి అంశాలపై కిశోర బాలికలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, వైద్యురాలు డా. స్రవంతి, అంగన్వాడీ టీచర్లు ఇందిర, అరుణ, ఆశా కార్యకర్త రజిత హెచ్ఎం రమేష్ పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ గండి హానుమాన్ దేవాలయం వద్ద బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు–సరోజన దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం మంగళవారం వైభవంగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల హర్షధ్వనాలు...పండితుల వేదమం త్రోచ్చరణాలు...మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.తదనంతరం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్–సరోజన, ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ చేతులమీదుగా శ్రీరాముల వారి కళ్యాణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ ఫోటో ఖచ్చితంగా పెట్టాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



జనవరి 26 గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో ఖచ్చితంగా పెట్టాలని అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర నాయకుడు,న్యాయవాది ఎర్ర రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1950జనవరి 26న అమలులోకి వచ్చిన తేదిని గుర్తుకు పెట్టుకుని మన దేశం గణతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటుందన్నారు. రాజ్యాంగాన్ని భారత రాజ్యాంగ సభ 1949 నవంబర్ 25న అమెదించిందన్నారు. అలాగే 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని తెలిపారు. కాగా స్వాతంత్ర్య భారతదేశానికి నూతనరాజ్యాంగం ద్వారా దశదిశను చూపి ప్రపంచంలోనే అతిగొప్ప లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని అందించినటువంటి మహానీయుడు, భారతరత్న, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తప్పకుండాపెట్టాలని డిమాండ్ చేశాడు.

## రహదారి భూసర్వే రద్దు చేయాలని రైతుల నిరహార దీక్ష

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని మేడిపల్లి మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి నిర్మాణ భూసర్వే రద్దు చేయాలని కోరుతూ వివిధ గ్రామాల రైతులు మేడిపల్లిలో మంగళవారం రిలే నిరహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు రహదారి పక్కన కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. బైపాస్ రహదారినిర్మాణం వలన విలువైన సాగు భూములు కొల్పోతామని...వెంటనే భూ సర్వే రదు ్దచేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, బ్రహ్మయ్య, శ్రీనివాస్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు




మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతివేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కోలు రవిబోస్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మరణం లేని వీరుడు బోస్ అని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో...

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని యువజన సంఘాల సమితి, విశ్వహిందూపరిషత్ సభ్యులు మండలంలోని గోధూర్, తిమ్మాపూర్,



వేములకుర్తి గ్రామాల్లో వివిధ గ్రామాల్లో నేతాజీసుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలను మంగళవారంఘనంగా నిర్వహించారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పలువురు పూలమాలలువేసిఘనంగా నివాళులు నిర్వహించారు. ఈ మేరకు యువజన సంఘాల సమితి మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు కొడిమ్యాల దీపక్‌రాజ్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశస్వాతంత్ర్య పోరాటంలో నేతాజీఆజాద్ హిందూ ఫౌజ్ ఆర్మీని స్థాపించి బ్రిటిష్ వారిని ఎదిరించిన ధీరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫిషర్‌మెన్ మండలాధ్యక్షుడు ఎగ్గిడి నందకిషోర్, కాంగ్రెస్ నాయకులు నల్లూరి సాగర్, పిట్టల వెంకటేష్, కస్తూరి భూమేశ్వర్, గూడ లింగారెడ్డి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## హానుమాన్ ఆలయానికి వాటర్ కూలర్ వితరణ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని హానుమాన్ ఆలయానికి గ్రామంలోని రాజస్థాన్ స్వీట్ హౌజ్ యాజమాని హర్షన్‌లాల్ తన తండ్రి వలారం పటేల్ జ్ఞాపకార్థం వాటర్ కూలర్‌ను విశ్వహిందూపరిషత్ సభ్యులకు మంగళ వారం అందజేశారు. విశ్వహిందూ పరిషత్ సభ్యుల, దాతల సహకారం తో ప్రతిశనివారం అలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమం సమయంలో భక్తులకు తాగునీటి ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని రాజస్థాన్ స్వీట్ హౌజ్ యాజమాని హర్షన్‌లాల్ రూ.25వేల విలువ గల త్రాగునీటి



కూలర్‌ను ఆలయానికి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విహెచ్‌పి సభ్యులు స్వీట్ హౌజ్ యాజమానిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జిని కలిసిన జువ్వాడి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షిని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా శాలువతో ఘనంగా సన్మానించారు.

## కళాబృందాలచే విద్యార్థులకు అవగాహన

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :




ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లోని విద్యార్థులకు పోలీసు కళా బృందం ఎస్సై ఉమాసాగర్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాబృందం షీటీం విధులు, ట్రాఫిక్ నియామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై ఉమాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులకు మంచి పేరుతెచ్చుకోవాలని సూచించారు. అకతాయిలతో మహిళలు, విద్యార్థినిలు ఇబ్బందులు ఎదుర్కొన్న షీటీం నెంబర్ 8712670783కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు రాములు, సత్యనారాయణ, జగిత్యాల షీటీం ఇంచార్జి వలీబేగ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు డ్రైవర్ చంద్రన్న 19వ వర్ధంతి

దేవరకొండ,23జనవరి,ప్రభాతవార్త:

దివంగత నేత , కార్మికుల హక్కులకోసం పోరాటం చేసిన నాయకుడు , దేవరకొండ మాజి సర్పంచ్ డ్రైవర్ చంద్రన్న 19వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు అంతా స్మరించుకోనున్నారు. అదేవిదంగా అభిమానులు, రాజకీయ నాయకులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని పట్టణంలోఉన్న చంద్రన్న కాంస్య విగ్రహం వద్ద ఉదయం 9గంటలకు నివాళులు అర్పించనున్నారు. రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసి అందరి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారు చంద్రన్న. రాజకీయంగా, సామాజికంగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న చంద్రన్న ఎప్పుడూ ప్రజల గుండెల్లో ఉంటారని పలువురు అభిమానులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన కుమారులు వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ , రాఘవేందర్‌గౌడ్‌లు మాటా్లడుతూ తమ తండ్రిఐన చంద్రన్నకు నివాళులు అర్పించిన అనంతరం మద్యాహ్నాం ఒంటిగంటకు పట్టణంలోని స్థానిక టిడిపి కళ్యాణ మండపంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని, ఈ వర్ధంతి కార్యక్రమాన్ని చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందున అన్ని పార్టీల నాయకులు, చంద్రన్న అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని వారు ఒక ప్రకటన ద్వారా కోరారు.



# మంత్రి ఆదేశాలతో కాకర్లపల్లి గ్రామానికి వెళ్లిన వైద్య బృందం

## గత కొద్ది రోజుల నుండి ఆనారోగ్యంతో భాధపడుతున్న గ్రామస్థులు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో గత కొద్ది రోజుల నుండి గ్రామస్థులు ఆనారోగ్యంతో భాధపడుతు అనేక ఇబ్బందులు పడుతున్నారని రా ష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి మండ కాంగ్రెస్ అద్యక్షుడు ఐలి ప్రసాద్ తీసుకరాగా వెంటనే వైధ్యాధికారులతో మాట్లాడి మంగళవారం గ్రామానికి వైద్య బృందాన్ని పంపించారు. కాకర్లపల్లి గ్రామ ప్రజలు గత కొద్ది రోజుల నుండి జ్వరాలతో వివిధ రకాల ఆనారోగ్యాలతో భాధపడుతున్న విషయాన్ని మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్ మంగళవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించిన మంత్రి జిల్లా వైద్యాధికారులతో మాట్లాడి వెంటనే గ్రామంలో వైధ్యశిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో స్పందించిన



వైద్యసిబ్బంది వెంటనే కాకర్లపపల్లి గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసి ప్రజల రక్తనమూనాలను సేకరించి వారికి మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా కాకర్లపల్లి గ్రామంలోని ప్రజల ఆరోగ్య పరిస్జితులను మంత్రి శ్రీధర్‌బాబు, మంత్రి సోదరుడు శ్రీనుబాబు ఎప్పటికప్పుడు గ్రామస్థులతో మాట్లాడి తెలుసుకుంటున్నారు.

# పెద్దపల్లి పార్లమెంటు టికెట్ కోసం మంత్రి శ్రీధర్‌బాబుకు ధరఖాస్తు

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పారీ ్ట నుండి పెద్దపల్లి పార్లమెంటు టికెట్ తనకు కేటాయించాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి పెద్దపల్లి పార్లమెంటు ఇంఛారీ శ్రీధర్‌బాబు కు మండలంలోని నాగారం గ్రామ సర్పంచ్ బూడిద మల్లేష్ దరఖాస్తు చేసుకున్నాడు. విద్యార్థి దశలో ఉస్మానియా యూనివర్శిటీలో ప్రస్తుత మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో కాంగ్రెస్ విద్యార్థి విభాగంలో ఎన్ఎస్‌యూఐలో కీలక భాద్యతలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.మలి దశ తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ అడ ్వకేట్ జేఏసి, పొలిటికల్ జేఏసి కనీ ్వనర్‌గా ఉద్యమంలో ముందున్నామన్నారు. అదేవిధంగా శాతవాహన యూనివర్శిటీ స్టా ్టండింగ్ కమిటీ అకడమిక్ సెనెట్ సభ్యునిగా, తెలంగాణ అడ్వకేట్స్ వెలే ్ఫర్ ట్రస్టు మెంబర్‌గా వ్యవసాయ రంగంలో కృషివిజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా సైంటిఫిక్ అడ్వయిజరీ కమిటీ సభ్యుని కొనసాగుతున్నట్లు పేర్కొన్నాడు. గత 5 సంవత్సరాలుగా గ్రామీణ వికాస రంగంలో చేస్తున్న



కృషితో పాటు నాగారం గ్రామ సర్పంచ్‌గా కొనసాగుతూ జాతీయ ఉత్తమ పంచాయితీ అవార్డును గెలుచుకోవటంతో పాటు ఆదర్శ గ్రామాల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం బేకాన్ పంచాయితీ లీడర్‌గా నా సేవలను ఉపయోగించుకుందని పేర్కొన్నారు.

# దుమ్ము, దూళి రాకుండా నివారణ చర్యలు చేపట్టండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3, సిహెచ్‌పి ఇన్‌ఛార్జి అధికారి సదానందంను వీర్లపల్లి మాజీ కౌన్సెలర్ గూళ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు మంగళవారం కలిశారు. ఓసిపి 3 నుంచి వచ్చే ఓబి మట్టి డంపింగ్ దుమ్ము, దూళి ద్వారా, బ్లాస్టింగ్ సమయంలో వచ్చే దుమ్ము దూళి ద్వారా, సిహెచ్‌పి ప్లాంట్ నుంచి వస్తున్న కోల్ డస్ట్ ద్వారా గ్రామ ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయనకు వివరించారు. తక్షణమే దుమ్ము, దూళి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఆయనను వారు కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగరేని కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ 2 అధ్యక్షులు కె.సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి సమ్మయ్య, ఏదు కనకరాజు, అన్నారపు రాజయ్య, జంగ ఎల్లయ్య, సున్నం రమేష్, నూనె మొండి, జంగలి కుమార్, జంగలి సతీష్, భూజారపు



రాజు, చిప్ప రాజయ్య, వేముల లక్ష్మయ్య, గోగు రాములు, శెట్టి శంకరయ్య, సంకరి రాజయ్య తదితరులున్నారు.

# కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త.

వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా గోదావరిఖని విఠల్ నగర్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమానికి బిజెపి దళిత మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పతకాలు ప్రవేశ పెట్టారని, మహిళల కోసం ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ప్రతి ఒక్కరికి వైద్యం అందాలని 55 కోట్ల మందికి అయుష్మాన్ భారత్ పేరుతో పేద ప్రజల కోసం ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. నాలుగు కోట్ల పక్క గృహాల నిర్మాణం దేశంలో 88 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు ఇస్తున్నారని తెలిపారు. రానున్న పార్లమెంట్



ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అత్యధిక స్థానాలు గెలుస్తుందని, నరేంద్ర మోడీ సారథ ్యంలో మూడవసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, ఉపాధ్యక్షులు మాతంగి రేణుక, బిజెపి విఠల్ నగర్ మండల అధ్యక్షులు అడ్డూ రి రాజేష్‌తోపాటు ఎఎన్ఎంలు, ఆర్‌పిలు, బ్యాంక్

## నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఆగయ్య..

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, తెలంగాణ తల్లి భవనాన్ని గ్రామ సర్పంచ్ వజ్జపల్లి ఆగయ్య, వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. రూర్బన్, ఎస్‌డిఎఫ్ 21 లక్ష రూపాయలతో నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఉప సర్పంచ్ గుండెకారి రాము, గుండెకారి సరోజన, మీసాల శంకర్, ఆరెపల్లి స్వరూప, తొర్నే సంజీవ రావు, సూరం రవీందర్, శనిగరపు స్రవంతి, ఆలయ చైర్మన్ గొండె శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంథని వార్త


## బిట్టుపల్లి గ్రామంలో బాల రాముని ప్రతిష్ట కార్యక్రమ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

అయోధ్యలో శ్రీరాముని విగ్రహాప్రతిష్టాప వేడుకల్లో భాగంగా మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామ కమిటి వారిచే బాల రాముని ప్రతిష్ట వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో శ్రీరామ జయరామ నామస్మరణతో భక్తులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిట్టుపల్లి గ్రామ కమటి మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో " చిత్ర కళా పోటీలు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలో ని అలుగునూర్‌లో గల కేంద్రీయ విద్యాలయంలో పరీక్షా పే చర్చా కార్యక్రమంలో భాగంగా ఆరు అంశాలపై విద్యార్థులకు చిత్ర కళా పోటీలు మంగళవారం నిర్వహించారు. కరీంనగర్‌లోని సీబియస్ పాఠశాలలకు చెందిన వంద మంది విద్యార్థులు ఈపోటీల్లో పాల్గొన్నారు.పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు అందరికి ఒక డ్రాయింగ్ కిట్ తో పాటుగాఉపాహారం కేంద్రీయ విద్యాలయం తరుపున అందించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పోటీలు విద్యార్థుల మానసిక వికాసానికి చాలా ఉపయోగపడుతాయని ప్రిన్సిపాల్ పంకజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ టీచర్ మిథున్ కాశ్యప్, సుశీలా నాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికార ప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మెటి సమ్మిరెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధిగా నియమింపబడిన డాక్టర్ మల్లు రవి ని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా నియమింపబడిన అరకాల వేణుగోపాల్ ను జమ్మికుంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మెటి సమ్మిరెడ్డి హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఇరువురిని శాలువాతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి కేబినెట్ హోదాలో వారిని నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బాలల పరిరక్షణ అందరి బాధ్యత ఎంపీడీవో రాజేశ్వర్‌రావు

మానకొండూర్, ప్రభాతవార్త :

బాలల పరిరక్షణ అందరి బాధ్యత అని మానకొండూర్ ఎంపీడీవో రాజేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మహిళాశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ పిల్లలపూ జరుగుతున్న అఘాయిత్యాలపై అవగాహన కల్పిస్తూ మండలంలోని ప్రతి గ్రామంలో బాలల పరిరక్షణ కమీటీలు ఏర్పాటు చేపట్టాలన్నారు. గ్రామంల్లో జరుగుతున్న పిల్లల సమస్యల గురించి కమిటీ ద్వారా తెలుసుకొని సమస్య పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. పిల్లల చెడె వ్యసనాలు అలవాటు పడవద్దన్నారు. పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్న చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు.చైల్డ్ హెల్ప్‌లైన్ 1098జాతీయ స్థాయిలో 24గంటలు బాలల కోసం ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సబిత,



సర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డి, డీసీపీఓ శాంత, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ సంపత్, ఎస్సై శ్రీకాంత్, లేబర్ ఆఫీసర్ చక్రధర్, డాక్టర్ గోపాల్, ఏపీఎం నిరంజన్, సూపర్‌వైజర్స్ వెంకటలక్ష్మి, అరుణ, బాలల పరిరక్షణ అధికారి రమేష్, చైల్డ్ హెల్ప్‌లైన్ కేసు వర్కర్ ప్రియాంక అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 127వ జయంతి వేడుకల సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ నేతాజీ సుభాష్‌చంద్రబోస్ దేశానికి చేసిన సేవలపై కొనియాడారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మండల అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్ల నాయకులు అంబటి తిరుపతిరాజు, రావుల శంకరచారి, అప్పని తిరుపతి, దూలం కిరణ్‌గౌడ్, పుదరి రమణగౌడ్, మియాపురం లక్ష్మణాచారి, మండ లనాయకులు సోన్నాకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్‌గౌడ్, కంది రాజిరెడ్డి, మీస రమణయ్య, పెండ్యాల రాంరెడ్డి, మాచర్ల కోటేశ్వర్, మార్కొండ రమేష్‌పటేల్,



ఎదులాపురం అశ్వర్‌తేజ, భాసబోయిన ప్రదీప్‌యాదవ్, బండ రాజిరెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్, బండారి హరీష్, కొమ్మ అనిల్‌యాదవ్, సింగారపు కుమారస్వామి, ఆరేపల్లి సునంద్, జంగిలి రాకేష్ పాల్గొన్నారు.

# లింగన్నపేట ఉన్నత పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులంతా కలిసి రూ. 20వేల విలువగల మైక్‌సెట్‌ను మంగళవారం గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు అందచేశారు. లింగన్నపేట, అంబారిపేట, ముస్తాబాద్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చంటి గంగారం, దైత శ్రీనివాస్, ఎ. రవీందర్‌లతో పాటు ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు రమ, శ్రీకాంత్‌రెడ్డి, రాజయ్య, శివకుమార్ స్వామి, కిషన్, ఎంపీ. మల్లికార్జున్‌లు కలిసి 20వేల విలువగల మైక్‌సెట్‌ను పాఠశాలకు అందచేశారు. తాము పనిచేస్తున్న పాఠశాలపై అభిమానంతో మైక్‌సెట్ అందచేయడం



అభినందనీయమని, అందచేసిన వారికి ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా హజ్రత్ సయ్యద్‌నా మీరా షాఖాదిరి ఉర్సు ఉత్సవాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్ గ్రామ శివారులోని హజ్రత్ మీరా షాఖాదిరి ఉర్సు ఉత్సవాలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకుని సండల్ ఊరేగింపు, ఉర్సే షరీఫ్‌ను ఘనంగా నిర్వహించుకున్నారు. భక్తులు దర్గా ఉత్సవాలలో పాల్గొని ఫాతీయాలు సమర్పించారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడు కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. దర్గా ముతవలి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ఉత్సవాలు



నిర్వహించారు. ముతవలితో పాటు వారి కుటుంబ సభ్యులు మొయిన్ పాషా, అబ్దుల్ నసీర్, అబ్దుల్ వహీద్, అబ్దుల్ లతీఫ్‌లతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ఎన్నికైన బల్మూరి వెంకట్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉన్న డాక్టర్ బల్మూరి వెంకట్ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైనా సందర్భంగా బల్మూరి వెంకట్ ని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ ఎండి. సలీం పాషా, జమ్మికుంట హమాలీ సంఘం అధ్యక్షుడు వొల్లాల శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ కో ఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, కాంగ్రెస్ నాయకులు మారపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు సందీప్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపిపిఎస్ పాఠశాలలో ఆటల పోటీలు..

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో ఆటలపోటీలు నిర్వహించారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని కమలాపూర్ మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ టాకీస్ ఏరియా పాఠశాలలో మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.... ఆటల పోటీలతో విద్యార్థులతో పోటీతత్వంను పెంపొందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఆటలు, శారీరక, మానసిక ఉల్లాహాన్ని ఇస్తాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమేనని తెలిపారు. ఈనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని లక్ష్మిపూర్ తండాకు చెందిన దారవత్ నవీన్ (23) యువకుడు మృత్యువాతకు గురయ్యాడు. నవీన్ ద్విచక్రవాహనంపై ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లికి గ్రామానికి వెళ్లి తిరుగు వస్తుండగా బైక్‌కు అడ్డంగా కుక్కలు రావడంతో బైక్ అదుపుతప్పి రోడ్డు అవతలనున్న వాటర్ ట్యాంక్‌కు ఢీ కోట్టాడు. తీవ్ర గాయాలయి కరీంనగర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు తల్లి పోలీస్‌లకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

# గంభీరావుపేట ఎస్సైగా రామ్మోహన్

గంభీరావుపేట, ప్రభాతవార్త:




గంభీరావుపేట ఎస్సైగా బి. రామ్మోహన్ సోమవారం రాత్రి చార్జీ తీసుకున్నారు. ఇప్పటీవరకు పని చేస్తున్న బొజ్జ మహేష్ డీఎస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో సిద్దిపేట కమీషనర్ కార్యాలయంలో పనిచేస్తున్న రామ్మోహన్ ఇక్కడ ఎస్సైగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

# బహుమతుల పంపిణీకి 8వేల వితరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని బహుమతుల ప్రధానం, స్వీట్ల పంపిణీకై గంభీరావుపేట మండలం రాజేశ్వర్‌రావునగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న చెల్ల శాన్విక తండ్రి చెల్ల నర్సయ్య వితరణగా రూ. 8వేల నగదును పాఠశాలకు మంగళవారం అందచేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, స్వీట్ల పంపిణీకి గాను నగదును పాఠశాలకు అందించారు. గొప్ప మనస్సుతో పాఠశాలకు నగదును అందచేసిన విద్యార్థి తల్లితుంద్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్జున్‌లతో పాటు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా హజ్రత్ సయ్యద్‌నా మీరా షాఖాదిరి ఉర్సు ఉత్సవాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్ గ్రామ శివారులోని హజ్రత్ మీరా షాఖాదిరి ఉర్సు ఉత్సవాలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకుని సండల్ ఊరేగింపు, ఉర్సే షరీఫ్‌ను ఘనంగా నిర్వహించుకున్నారు. భక్తులు దర్గా ఉత్సవాలలో పాల్గొని ఫాతీయాలు సమర్పించారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడు కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. దర్గా ముతవలి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. ముతవలితో పాటు వారి కుటుంబ సభ్యులు మొయిన్ పాషా, అబ్దుల్ నసీర్, అబ్దుల్ వహీద్, అబ్దుల్ లతీఫ్‌లతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంటు టిక్కెట్ కోసం మంత్రి శ్రీధర్‌బాబుకు దరఖాస్తు



**మంథని - ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నుండి పెద్దపల్లి పార్లమెంటు టికెట్ తనకు కేటాయించాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి పెద్దపల్లి పార్లమెంటు ఇంచారీ శ్రీధర్‌బాబు కు మండలంలోని నాగారం గ్రామ సర్పంచ్ బూడిద మల్లేష్ దరఖాస్తు చేసుకున్నాడు. విద్యార్థి దశలో ఉస్మానియా యూనివర్శిటీలో ప్రస్తుత మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో కాంగ్రెస్ విద్యార్థి విభాగంలో ఎన్ఎస్‌యూఐలో కీలక భాద్యతలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.మలి దశ తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ అడ్వకేట్ జేఏసి, పొలిటికల్ జేఏసి కన్వీనర్‌గా ఉద్యమంలో ముందున్నామన్నారు. అదేవిధంగా శాతవాహన యూనివర్శిటీ స్టాండింగ్ కమిటీ అకడమిక్ సెనెట్ సభ్యునిగా, తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్టు మెంబర్‌గా వ్యవసాయ రంగంలో కృషివిజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా సైంటిఫిక్ అడ్వయిజరీ కమిటీ సభ్యుని కొనసాగుతున్నట్లు పేర్కొన్నాడు. గత 5 సంవత్సరాలుగా గ్రామీణ వికాస రంగంలో చేస్తున్న కృషితో పాటు నాగారం గ్రామ సర్పంచ్‌గా కొనసాగుతూ జాతీయ ఉత్తమ పంచాయితీ అవార్డును గెలుచుకోవటంతో పాటు ఆదర్శ గ్రామాల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం బేకాన్ పంచాయితీ లీడర్‌గా నా సేవలను ఉపయోగించుకుందని పేర్కొన్నారు.

# సిఎంఆర్ బియ్యం గడువు 30వ తేదితో ముగుస్తుంది

**- లారీలను సత్వరంగా దిగుమతి చేసుకోండి..**

**అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి నేరుగా వరిధాన్యం కొనుగోలు చేసి, రారైస్, పారాబాయిల్డ్ మిల్లులకు సిఎంఆర్ కింద ఇచ్చిన వరిధాన్యం మర ఆడించి, నిబంధనలకు లోబడి బియ్యాన్ని ప్రభుత్వానికి అందించవల్సిన గడువు ఈ నెల 30తో ముగుస్తున్నదని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి లక్ష్మి కిరణ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణ శివారులోని ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) కార్యాలయాన్ని గోదాంలను అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, కరీంనగర్ డిఎం రజనీకర్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నర్సింగరావు సందర్శించారు. హుజురాబాద్ డివిజన్ రైస్ మిల్లులతో పాటు కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల నుండి సిఎంఆర్ బియ్యం లారీలలో జమ్మికుంట ఎఫ్‌సిఐ గోదాంలకు వస్తున్నాయని, వచ్చిన లారీని 24గంటల వ్యవధిలో లారీలోని బియ్యాన్ని దింపుకోవాలని, లారీలు ఎఫ్‌సిఐ వద్దనే దిగుమతులు కాక నిలిచిపోవడం వల్ల ఇంక తరలించే బియ్యం ఉండడంతో సమయంలేదని, ఎఫ్‌సిఐ గోదాం అధికారులు పరిస్థితులను అర్ధం చేసుకుని, ప్రతినిత్యం లారీలలో వస్తున్న నిల్వలను బియ్యాన్ని వెంట వెంటనే దిగుమతి చేసుకోవాలని లక్ష్మి కిరణ్ అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా సిఎంఆర్ కింద రైస్ మిల్లుల యజమానులు ఇప్పటి వరకు ఎన్ని ఎసికెల బకాయిలు ఉన్నాయో.. అన్ని లారీల బియ్యాన్ని ఈ నెల 30వ తేదిలోపు ప్రభుత్వానికి అందించాలని, మరోమారు మిల్లర్లకు అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. ఆమె వెంట జిల్లా డిఎస్ఓ సురేష్, స్థానిక తహసిల్దార్ రజిని, ఆర్ఐలు, సిబ్బంది ఉన్నారు.

## పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందకుండా ధైర్యంతో మరోసారి ప్రయత్నించాలి






**- పిల్లలు సరియైన మార్గంలో వెళ్లేలా తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి**

**- చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** గతంలో పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అవడంతో ఇక నా వల్లకాదనే భావనతో చదువుకు దూరంగా ఉండి పరీక్షలు రాయుండా ఉన్న విద్యార్థులు, పాస్ అవుతామనే ధైర్యంతో మరోసారి ప్రయత్నించి ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం రెవెన్యూ గార్డెన్స్‌లో 10వ తరగతి పరీక్షలపై ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గతంలో పదవ తరగతి పరీక్షలను వ్రాసి ఫెయిల్ అవడంతో మీరు అన్ని కోల్పోయినట్లు కాదని, ఒక సబ్జెక్టులో ఉత్తీర్ణతను సాధించలేక పోయారని అన్నారు. యదార్ధంగా జరిగిన సంఘటనతో హిందిలో తీసిన 12త్ ఫెయిల్ సినిమాను ఆదర్శంగా తీసుకొని పరీక్షలో ఉత్తీర్ణతను సాధించడానికి విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో గత విద్యా సంవత్సరాలలో పదవ తరగతి పరీక్షలను వ్రాసి ఫెయిల్ అయిన 151 మంది విద్యార్థులను గుర్తించడం జరిగిందని, వారు చాలా రోజులుగా చదువుకు దూరంగా ఉన్నారని, అలాంటి విద్యార్థులపై టీచర్లు ప్రత్యేక దృష్టిని సారించాలని తెలిపారు. తరగతిలో ఖచ్చితంగా ర్యాంకు సాధిస్తాడనే విద్యార్థులపై కాదు, అదే తరగతిలో వెనకబడిపోయిన విద్యార్థులపై ఎక్కువ శ్రద్ధను టీచర్లు కనబరచాలని, ఒక టీచర్ పిల్లలకు అందించే ప్రోత్సాహం, వారు విజయాన్ని సునాయాసంగా సాధించగలమనే దృఢ నమ్మకాన్ని ఇవ్వగలుగుతుందని, డ్రాప్ అవుట్ అయి కొద్ది రోజులుగా దూరంగా ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించడం, ప్రస్తుత విద్యాసంవత్సరంలోని విద్యార్థులతో పాటుగా వారికి కూడా పాఠాలను చెప్పడం వంటివి చేసి చీకట్లో నుండి వారిని వెలుగులోకి తీసుకురావాలని కోరారు. అవసరమైతే వారి కొరకు జిల్లా పరిపాలన నుండి నిధులు కూడా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా తల్లిదండ్రులు కూడా పిల్లలు స్కూల్ నుండి ఇంటికి వచ్చిన తరువాత చదువుకునేలా వారిని ప్రోత్సహించాలని, విజయం సాధించాలనే నిబద్ధతతో, వ్యూహంతో ముందుకు సాగేలా చూడాలని అన్నారు. ఒక్క సబ్జెక్టులో ఫెయిల్ అయినంత మాత్రానా అంత అయిపోయిందని ఎవరు భావించకూడదని, మరోసారి ప్రయత్నించి అంతకన్న మంచిస్థానాన్ని సాధిస్తామనే నమ్మకంతో ముందుకు సాగాలని పిల్లలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, సెక్టోరియల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, డీఈఓ కార్యాలయ సూపర్డెంట్ స్వామి, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మొదటి పేజి తరువాయి..



**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు వచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం రెవెన్యూ గార్డెన్‌లో విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి పరీక్షలపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి తరగతిలో విద్యార్థులు డ్రాప్ ఔట్ కాకుండా ఉత్తమ ఫలితాలను సాధించేలా కృషి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థి 10వ తరగతి తరువాత ఇంటర్, డిగ్రీ పూర్తిచేసేలా దృష్టి పెట్టాలని, టీచింగ్, లర్నింగ్, మెటిరియల్ (టీఎల్ఎం) మేళాను నిర్వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ కాల్ చేయాలని, బాషపైన దృష్టి పెట్టాలని, ప్రతి విద్యార్థి 2 పేజీలు అన్ని సబ్జెక్టులు వ్రాసే విధంగా చూడాలని తెలిపారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధను కనబరిచి కనీసం పాసయ్యే విధంగా చూడాలని, పరీక్షలు ప్రారంభమయ్యే నాటికి 3 లేదా 4 సార్లు పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలను ఏర్పాటు చేసి, విద్యార్థుల ప్రగతిని తెలియజేయాలని అన్నారు. విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ ఫలితాలను సాధించేలా చూడాలని అన్నారు. జిల్లాలో గతంలో పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులను 152 మందిని గుర్తించి 121 మంది విద్యార్థులచే పరీక్ష ఫీజు చెల్లించడం జరిగిందని, అట్టి విద్యార్థులై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించి వారు పాస్ అయ్యేటట్లు చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, ఎంఈఓలు, సెక్టోరల్ అధికారులు, డిసిఈబీ సెక్రటరీలు, జిల్లా సైన్స్ అధికారి, ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, హెచ్ఎంలు, కెజిబివి మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## బుగ్గారంలో శ్రీరామ భజన- హాజరైన భక్తులు-ప్రముఖులు

*బుగ్గారం,ప్రభాతవార్త :*

అయోధ్యలో శ్రీ రామ చంద్రుని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జగిత్యాల జిల్లా లోని బుగ్గారం మండల కేంద్రంలో గల హనుమాన్ దేవాలయంలో శ్రీరామ భజన కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు హాజరై వారిదైన శైలిలో భక్తి కీర్తనలు ఆలపించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన పరులకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇంచార్జీ సర్పంచ్ నగునూరి రామకృష్ణ, మాజీ సర్పంచ్ మసర్థి రాజిరెడ్డి, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, విడిసి అధ్యక్షులు నక్క చంద్రమౌళి, ఉపాధ్యాక్షులు సుంకం ప్రశాంత్, కోర్ కమిటీ వైస్ చైర్మన్‌లు పెద్దన వేణి రాగన్న, విలాసాగరం ఆనందం, మార్కెట్ కమిటీ చైర్మన్ జంగ శ్రీనివాస్, కళ్లెం నగేష్, చుక్క విశాల్, కాంగ్రెస్ నాయకులు నగునూరి నర్సా గౌడ్, పొనకంటి కైలాసం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ధర్మపురి సిఐగా రాంనర్సింహారెడ్డి

*ధర్మపురి,ప్రభాతవార్త :*

ధర్మపురి నూతన సిఐగా రాంనర్సింహారెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజలు సహకరించాలని, చట్ట ప్రకారం ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోష్ జయంతి వేడుకలు

*ధర్మపురి,ప్రభాతవార్త :*



ధర్మపురి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రభోష్ జయంతి వేడుకల్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం ముందు సుభాష్ చంద్రబోస్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బ్రిటిష్ పాలకులను దేశం నుండి తరిమి కొట్టడానికి అహింస వాద సిద్దాంతాన్ని ఎంచుకొని పోరాటం చేసిన యోధుడని కొనియాడారు. బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు బెజ్జారపు లవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు పిల్లి శ్రీనివాస్, బండారు లక్ష్మణ్, తిరుమందాసు సత్యనారాయణ, గాజు భాస్కర్, స్తంభంకాడి శ్యామ్, మూర్తి, మాధవ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజి జయంతి వేడుకలు నిర్వహించిన భారత్ సురక్ష సమితి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎసిఎస్ రాజు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ చౌరస్తా వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎసిఎస్‌రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, నారేందుల శ్రీనివాస్, గదాసు భూమయ్య, కొత్తకొండ బాలయ్య, సింగం గంగాధర్, సిరిపురం గంగారాం, వేముల దేవరాజం, గొల్లపల్లి సత్యనారాయణగౌడ్, సంతప్‌రావు, వంజరి శ్రీనివాస్, కొండ బత్తిని గంగాధర్, ఒళ్లవత్తిని రామచంద్రం, బొందుకూరి శ్రీనివాస్, బాశెట్టి దుబ్బరాజం, పోరండ్ల భిక్షపతి, రాపర్తి రవి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ లాంటి వ్యక్తులను

**యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలి**

**రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ఎబివిపి జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ప్రారంభమైన యువజన ఉత్సవాలు నేడు సుభాష్ చంద్రబోష్ జయంతి సందర్భంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి, విభాగ్ ప్రముఖ్ అనాలదస్ మురళి, డాక్టర్ అయిల్నేని సుమన్‌రావు, ఎబివిపి కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శారీరక ధృడత్వం కోసం యొక్క ఆటలు తోడ్పడుతాయని జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేదించుకోవడానికి ఆత్మస్థైర్యం ఆటలు ఆడే వారికి ఎక్కువ ఉంటుందని అన్నారు. ముఖ్యంగా స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ లాంటి వ్యక్తులను యువత అందరూ ఆయన ఆదర్శంగా తీసుకోవాలని స్వాతంత్ర్య పోరాటంలో సుభాష్ చంద్రబోస్ పాత్ర మరువలేనిదని అన్నారు. ఆజాది హిందూ ఫౌజ్ స్థాపించి నాకు మీ రక్తాన్ని ఈ దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధిస్తానని నినాదం ఇచ్చినటువంటి మహనీయుడు సుభాష్‌చంద్రబోస్ అని అన్నారు. యువతకు ఆదర్శంగా ఉంటుందని అన్నారు. అలాగే క్రీడయువజన ఉత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి జిల్లా కన్వీనర్ రపాక సాయి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మన్వాడ నందు, నిరేటి మనోహర్, జిల్లా హాస్టల్స్ కన్వీనర్ నిరేటి శ్రీనివాస్, నగర కార్యదర్శి కుందరపు రాజు, నాయకులు ప్రశాంత్, నిఖిల్, జశ్వంత్, సిద్దు, చరణ్, ముకేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 23 :*

మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని రామానుజవరం గ్రామంలో గల ఆధరణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, గాజుల రమేష్‌కుమార్, జి.రాజయ్య, ఎ.సత్యనారాయణ, రమేష్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, ఫాస్టర్ మాలాకీ తదితరులు పాల్గొన్నారు.




## వేములూరులో ఆయుర్వేద వైద్యశిబిరం

*అశ్వాపురం,జనవరి23,ప్రభాతవార్త.*



మండలంలోని మారుమూల ప్రాంతమైన మనుబోతులగూడెం పంచాయతీలోని వేములూరులో మంగళవారం ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో మహిళలు రక్తహీనత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అశ్వాపురం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ అరుణ వివరించారు. శిబిరానికి హాజరైన మహిళలను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఆయుర్వేద జీవనశైలి ఔషదాల విశిష్టత మరియు వాతావరణ మార్పులద్వారా శారీరకంగా సంక్రమించే వ్యాధులు వాటి నివారణ చర్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారా మెడికల్ స్టాఫ్ జి రాధిక గ్రామప్రజలు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా అత్యుత్తమ ఉద్యోగులు

**- ఈనెల 26న ఘనసన్మానం**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి23:*



బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగా పనిలో అంకితభావంతో పనిచేసిన 2024 సంవత్సరానికి మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా 8మంది ఎంపికైనట్లు మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ మంగళవారం తెలిపారు. ఈ నెల 26న గణతంత్ర దినోతనసవ వేడుకల్లో భాగంగా భద్రాద్రి స్టేడియంలో అత్యుత్తమ కార్మికులను ఏరియా జీఎం దుర్గం రామచందర్ అవార్డులతో



సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు. మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా నక్క సుమిత్(ఈపీ ఆపరేటర్, పీకేఓసీ-2), వెనిగల్ల రాజశేఖర్(ఈపీ ఎలక్ట్రీషన్, పీకేఓసీ-2), దుడ్డుకూరు మురళి(ఈపీ ఎలక్ట్రీషన్, పీకేఓసీ-2), గడ్డం శ్రీహరిబాబు(పిట్టర్, మణుగూరు ఓసీ), షేక్ చాంద్‌పాషా(అసిస్టెంట్ ఫోర్‌మెన్, కేపీయూజీ), జక్కం రమేష్(ఫిటర్, కేసీహెచ్‌పీ), ఆర్ రాంబాబు(పీఏ, జీఎం ఆఫీసు), పి.వెంకటశివరామరాజు( ఫిటర్, ఏరియా వర్కు షాపు)లు ఎంపికయ్యారన్నారు. ఈ ఉద్యోగులకు మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

**-ఉత్తమ అధికారిగా సీహెచ్ శ్రీనివాసరెడ్డి**

మణుగూరుఏరియా ఉత్తమ అధికారిగా పీకేఓసీ-4 ఎస్ఈ సీహెచ్ శ్రీనివాసరెడ్డి ఎంపికయ్యారు. మణుగూరు ఏరియా బెస్ట్‌సింగరేణియన్‌గా కేసీహెచ్‌పీలో కన్వేయర్ ఆపరేటర్‌గా పనిచేసే సుందర్ రాజన్ నల్లన్ ఎంపికయ్యారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించే సెంట్రల్ ఫంక్షన్‌లో సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ ఎన్.బలరాం ఘనంగా సన్మానించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు.